NATIONAL ARCHIVES OF INDIA

(9) (P)
3225
Telugu

NATIONAL ARCHIVES LIBRARY.
GOVERNMENT OF INDIA
NEW DELHI.
1595
T0121
Call No.
Book No. 3225

Jeely



NATIONAL ARCHIVES OF INDIA

# తిరుగుబాటు

NATIONAL ARCHIVES OF INDIA

81a

తొలి సారి.

వేయి ప్రతులు

ప్రతి పావలా.

NATIONAL ARCHIVES LIBRARY
No 3225
Date 4-4-72
GOVT. OF INDIA

1938 డిశంబరు

Lib 912/36 B

ఉషా ప్రెస్,
తెలప్రోలు.

# తిరుగుబాటు

నా ట కం

18

ముని మాణిక్యం

NATIONAL ARCHIVES OF INDIA

ప్రకాశకులు
ఆదర్శ గ్రంథ మండలి
ఎలమర్రు

అన్ని హక్కులూ ప్రకాశకులవి

సంపాదకుడు
గద్దె లింగయ్య

NATIONAL ARCHIVES OF INDIA

# కృతజ్ఞత

ఈ నాటకంలో సందర్భానుసారముగా నేడాంధ్రావనియందంతటా కార్మికులచే పాడబడుచున్న పాటలు, పద్యములు చేర్చితిమి. ఆ యా పాటలూ పద్యాలు వ్రాసిన కవికుమారులకు కృతజ్ఞతా వందనములు. వ్రాసిన కవులపేర్లు మాకు లభించక పోవుటవల్ల పుస్తకములో పేర్లు వుదహరించ లేకపోతిమి. ఇందుకు కవులు మన్నింతురు గాక!

NATIONAL ARCHIVES OF INDIA

# హెచ్చరిక

—(०)—

ఈ 'తిరుగుబాటు' నాటకం అన్నిహక్కు-లూ ఆదర్శగ్రంథమండలికి చెంది యున్నవి. గాన ఈ నాటకం వ్రాతమూలకమైన మా అనుమతిలేనిదే ముద్రించినా, ప్రదర్శించినా ఫిల్ముతీసినా క్రమప్రకారము చర్య జరుపబడును.

ఇట్లు

ప్రొప్రయిటరు

1–12–1938 ఆదర్శగ్రంథమండలి.

# ముందు మాటలు

తిరుగుబాటునాటకం అందిస్తూ ఒకవిధమైన సంతోషం కలుగుతోంది. ఇంతవరకు తెలుగులో సామ్యవాదవాహిత్యం సిద్ధాంతములతోనే వుంది. ఆపుస్తకాలన్నీ కార్యరంగంలో పనిచేస్తున్నవారికి బాగా వుపయోగపడి చాలా సేవజేసినవి. కాని ప్రజాసామాన్యంలో సామ్యవాదాన్ని గూర్చి తగినప్రచారం కావాలంటే భిన్నభిన్న రుచులకోరే ప్రజాసామాన్యానికి పుస్తకాలుకూడా అన్నిరుచులవారికి అనువయ్యేలాగున వ్రాసి ప్రకటించి సామ్యవాదపరిజ్ఞానం కలగజేయడం అత్యావసరము.

ప్రజాసామాన్యంలో ఎన్నో సిద్ధాంత గ్రంథాలు చేయలేని పనిని 'అమ్మ'వంటి వృత్తమనవల అతి సునాయాసంగా చేయగల్గుతుంది. అలాగే నాటకాలూ, కథలూ, డక్కీకథలూ. జంగం కథలూ, ద్విపద కావ్యాలు, తుమ్మెద పాటలూ ఇదీఅదీ ఏమిటి అన్నీ సామ్యవాదభావాలతో కర్షక కార్మిక జీవితసమస్యల్తో నిండివుండాలని నా ఆశయము. ఈ ఆశయాన్ని దృక్పథంలో వుంచుకునే మేము గ్రంథప్రచురణలో ముందడుగువేస్తూ ఈ తిరుగుబాటు నాటకాన్ని ప్రకటించాను. ఇంక 'తిరుగుబాటు'నుగూర్చి నాటక కర్తనుగూర్చి రెండుమాటలు.

నాటకకారుని గూర్చి ఆంధ్రలోకానికి నేను వేరేపరిచయం చేయనక్కరలా. మునిమాణిక్యం నరసింహారావు గారి కథలుచదువని పత్రికా పాఠకులుండబోరు. ఆయన

యింతవరకు, నేనెరిగినంతవరకూ గృహ జీవితానికి సంబంధించినకథలే వ్రాశారు. వాటిల్లో ఆయన ప్రతి చిన్న గృహ విషయాన్ని ఎంతో ముచ్చటగా వర్ణించే వారు. అవి సాటిలేని కథలనే హిందీలోకికూడా అనువాదములై ప్రకటింపబడుతున్నై. ఆ కథలవిషయం అలావుంచి. 'తిరుగుబాటు' లో పల్లెటూరు పెత్తందార్లు, వేడిరక్తం ప్రవహించుతూ వుంటే దేశసేవకు నడుంగట్టే నవయువకులు, సనాతన ఛాందసులు, గ్రామాల్లోనుంచి గెంటివేయబడ్డ హరిజనులూ, యజమాని– నౌకరుల భావాలు, కులమూ, మతమూ, దేవుడూ– పాపమూ, పుణ్యమూ, మొదలైన ఎన్నో విషయాలను గూర్చి చక్కగా కథ నడిపారు. నాటకంలో కృత్రిమవర్ణన లేమీ లేకుండా హెచ్చుతగ్గు వర్ణాల వారి మధ్యజరుగుతూవుండే యథార్థసమస్యలనే ప్రదర్శించారు. చదువబోతూవుంటే ఏకరువుపెట్టడం అనవసరం. నాటకంలోని గొప్పదనం, వున్నత యథార్థభావాలు పాఠకులే గ్రహింతురుగాక!

అన్ని హక్కులతో ఈ 'తిరుగుబాటు' ను ఆదర్శ గ్రంథమండలికి వ్రాసి యిచ్చిన శ్రీ మునిమాణిక్యం నరసింహారావుగారికి కృతజ్ఞుడ.

గద్దె లింగయ్య

సంపాదకుడు.

# ఒకటో అంకం

## ఒకటో రంగం

(పూర్ణయ్యశాస్త్రి యిల్లు. వైదిక కుటుంబము. శాస్త్రి, కొడుకు సుందరం- 20 ఏండ్లవాడు. పట్టణవాసం వొదిలి బి. ఏ. పట్టంతో పల్లె చేరిన యువకుడూ ప్రవేశిస్తారు)

శాస్త్రి: నాయనా కొంచెం పెందరాళే యింటికొస్తూ వుండ్రాదురా?

సుందరం: ఇవ్వాళ క్లబ్బులో టీ పార్టీ నాన్నగారూ.

శాస్త్రి: ఆ టీ పార్టీకి నీవెందుకు వెళ్లావురా? అదేదో సంఘసంస్కర్తలు ఏర్పాటు చేశారుటగా. కుల భేదాలు లేకుండా అంతా కలిసికూర్చుని ఫలహారం చేశారుటనే!

సుందరం: అవునండీ.

శాస్త్రి: అందులో చెప్పరాని వాళ్లుకూడా వున్నారా?

సుందరం: వున్నారు.

శాస్త్రి: ఛా! అప్రాచ్యుడా! ఆ మాలవెధవల ప్రక్కన కూర్చుని తిన్నావటారి నానాగడ్డీని!

సుందరం: ఏం, తింటే?

శాస్త్రి: మాలమాదిగలతో కలిసి తింటేనేమనా, నీవడగటం. వ్యాకరణంవారి వైదికధర్మం తగలేస్తున్నావురా!

సుందరం: వాళ్ళుమాత్రం మనకంటే యెట్లాతక్కువేమిటి?

శాస్త్రి: మనది అగ్రజన్మగాదురా? అదీగాక వాళ్లు మద్య మాంసాదులు తాగి, తిని పతితజీవితం జీవిస్తున్నారు. వాళ్ళను ఎల్లాదగ్గరకు రానిస్తావురా?

సుందరం: దొరలుకూడా పందిమాంసమూ, గొడ్డుమాంసమూ తింటారు. కల్లుకంటె హీనమైన మత్తుపదార్థాలు త్రాగుతారు. పళ్ళయినా తోముకోరు. అల్లాంటి వాళ్ళతో కలిసితిరిగి తినటమేకాక అదేగౌరవమని అనుకోవటం లేదూ?

ధనమున్నయెడ గిరస్తానులిష్టమేకాని
మాలలన్నచో నరకాలమంట
వందకోళ్ళను దిన్న జందెముండిసజాలు
శుచిర్మైన మాలను జూడరోత
శాక్తేయబలివిధుల్ శాస్త్రోక్తములెకాని
మాలచేసినదె ఛండాలకర్మ
పాలేరుపనిచేయ పనికివత్తురుగాని
కరుణజూడగమాల కానికులము

అగ్రవర్ణపుకొంపల కడ్డమైన
మైలలును సంకరంబులు మలినతయును
గలసినను సమ్మతంబగుగాని మాల
యెదురు పడినంత బ్రాహ్మణుండెగిరి పడును.

మొన్న బ్యాంకి మేనేజరుగారు మన యింటికి వస్తే మీరెందుకు గౌరవించి టీ యిచ్చారు?

శాస్త్రి: దొరలూ మాలమాదిగలూ ఒకటేనురా?

సుందరం: ఎందుకుకాదు? రంగు భేధం తప్ప.

శాస్త్రి: వాళ్లు అధికారులు. వాళ్ళతో తిరగడం ఆప ద్ధర్మం.

సుందరం: అధికారులైనంత మాత్రాన అంటరానితనం యెట్లాపోతుంది? అధికారుల కడుపులోనుంటే మాత్రం దానివాసన కొట్టదూ మనకు. వాళ్లు త్రాగిన సారాయి అమృతమయిండీ. పవిత్రమైన గోవుల మాంసం తిన్న వెధవలస్నేహం యెల్లావొప్పుకుంటారు? మన దేవుళ్ళను, మన ఆచారాలను దూషించే వాళ్లు మనకాదర పాత్రులా? మన రాముణ్ణి కొలుస్తూ, రామునిపేరు పెట్టుకున్న కడజాతివాడు అంటరాని వాడా? న్యాయముండాలండీ!

శాస్త్రి: అయితే వాళ్ళను దగ్గరకు చేరుస్తావా ఏమిటిరా?

సుందరం: సంఘ సంస్కరణ సమితిలో చేరాను. నిమ్న జాత్యుద్ధరణకై చేయగలిగినదంతా చేస్తానని ప్రమాణం చేశాను.

శాస్త్రి: నా చావుకు వచ్చిందిలే యిదంతా. ఏముద్ధరించాలని నీవుద్దేశ్యం?

సుందరం: అవసర విషయాలలో హరిజనుల్ని కూడా మిగతా వారిలాగ చూస్తాను. వాళ్ళదైనందిన కష్ట సుఖాలలో పాల్గొంటాను. మనఇంట్లో పనిచేయడాని క్కూడా వాళ్ళనే వుంచుకుందాం.

శాస్త్రి: అయ్యో!

సుందరం: ఏమండీ పందులగుడిసెల్లోవుండి వాటితో పాటు జీవిస్తూ, వాటి మాంసంతింటూ కల్లుతాగుతూ వున్న యెరికలదానికీ, మాలదానికీ బేధ మేమిటో చెప్పండి.

శాస్త్రి: నీవన్నట్లు వాళ్ళిద్దరికీ జీవితంలో బేధమేమీ లేదుకాని......

సుందరం: కాని... మాట అలావుంచండి.

శాస్త్రి: జన్మలో బేధం.

సుందరం: అయితేనేం?

శాస్త్రి: శాస్త్రాల్లో వాళ్ళనిదూరంగా వుంచమన్నారు.

సుందరం: అంటేనేం? ఇరవైవేలసంవత్సరాల క్రితం వ్రాసిన శాస్త్రాలకు మనమెందుకు దాస్యంచేయాలె, విరుద్ధంగా వుండటం మనకు అనుకూలమూ, న్యాయమూ అని తోస్తే!

శాస్త్రి: మరి శాస్త్రవిరుద్ధంగా పోతే నరకప్రాప్తి.

సుందరం: నాన్నగారూ! మీరు శాస్త్రాలు బాగాచదువుకున్నారుగదా. గృహ్యసూత్రాలలో బ్రాహ్మణుల కెట్టి నిబంధనలున్నాయండీ? బ్రాహ్మణుడు రాజసేవ చెయ్యొచ్చా? విద్యావిక్రయం అన్నవిక్రయం చెయ్యవచ్చునా? అట్టివాళ్ళకు రౌరవాదిమహానరకం నిర్ణయం చేశాడే శాస్త్రికారుడు.

శాస్త్రి: అవును మరి.

సుందరం: ఋషినిర్మితమై పవిత్రమయిన శాస్త్రాలంటే మీ కెట్లానమ్మకమో, నాకూ అల్లాంటి నమ్మకమే ననుకోండి. నేను ప్రొద్దున్న లేచిచేసేవన్నీ అశాస్త్రీయమైనవను లేకదా. నిజమాలోచిస్తే బ్రాహ్మడికుండ వలసిన లక్షణాలేమున్నాయి నాలో. మీరుచిన్నప్పుడు నేర్పిన సంధ్యావందనంకూడా మరిచిపోయాను. వెధవ జంధ్యాం మాత్రం వేళ్లాడుతోంది మీకు భయపడి. కనుక నాకు రౌరవాదిమహానరకం తప్పదన్నమాటే?

వాళ్ళతో కలిసితిరిగి దగ్గరకు చేరదీస్తే వచ్చేఎక్కువ శిక్ష ఏముంది. కాకపోతే వాళ్లు బీదవాళ్లుకాబట్టి దొరల్లాగ పైకిఅందంగా కనబడడానికి చక్కని బట్టలు వేసుకోరు. అంచేత వాళ్లుఅసహ్యంగా వుంటారని అంటారు మీబోటి వాళ్లుతరచుగా. వాళ్లు స్నానంచేయ రనీ వాళ్ళగూడేలూ, గుడిసెలూ అసహ్యంగా వుంటాయనీ అంటారుగాని వాళ్ళ ఈ స్థితికంతటికీ మనంగాదూ కారణం!

చదువు కూడదటంచు శాసించి వారిని
పశుతుల్యులుగ జేసి వదలినాము
గుడికి రానీయక పడద్రోలి వారల
చిరము పాషండుల జేసినాము
అంటరాని కులంబటంచు వారల సంఘ
కులబహిష్కారము గూర్చినాము
కులవృత్తియని వారి నెలకొల్పి గొడ్లగో
సెడి కసాయీలను జేసినాము.
ఆర్యకుల విభాగంబుల కనుమతించి
మనము గీచినిగీటును మీరకున్న
యందులకు మాలమాదిగ లైరి యిపుడు
లాతియగునెడ చండాల జాతిగలదె.

వాళ్ళకు మనం పనిజెప్పి డబ్బుసంపాదించుకునే దారి చూపితే వాళ్ళూ పరిశుభ్రంగానే వుంటారు. శుభ్రం

మాటకొస్తే మనయింట్లో దేవతార్చన చేసే అమర
య్యను కొంచెం జ్ఞాపకం తెచ్చుకోండి. ఒంటి నిండా
తామర, సవామేహపు బొబ్బలూ వాడూను. అటు
వంటి నికృష్టజీవిని సహించి వాడిపంక్తిని కూర్చుని
మీరు భోజనం చేయగలరుకాని మాలది వీధిగుమ్మం
ఫూడిస్తే సహించలేరే? మన జవాను సాహెబు
వాళ్ళను తాకి తిరిగి మనయింట్లో అన్నీ ముట్టుకుం
టున్నాడు. ఎక్కడున్నాయండీ శాస్త్రాలు, నియమా
లు, ఆచారాలూ మీవంటివాళ్ళ నోళ్ళలో తప్పితే.

శాస్త్రి: నాయనా! నువ్వుచెప్పినదంతా నిజమేకాని
మనకెందుకు ఈ అప్రదిష్ట. నలుగురునోళ్ళలో పడట
మెందుకురా?

సుందరం: న్యాయమని తోచింది చేయటానికి ధైర్యం
కలిగివుండాలని నా మనవి.

శాస్త్రి: అయితే నే బ్రతికున్నన్నాళ్ళూ వూరుకో.
తర్వాత నీ యిష్టం.

సుందరం:

నిమ్నజాతుల ద్వేషించు నీచకర్మ
ఫలము మనలనుజేసెగా బానిసలుగ
కన్నుగానక జేయు దుష్కర్మ ఫలము
ననుభవింపక దప్పించుకొన వశంబె.

## రెండో రంగం

(నూరిబావివద్ద స్త్రీలు నీళ్ళుతోడుకుంటూ వుంటారు. అన్నివర్ణాల వారూ అక్కడ వున్నారు. సుందరం భార్యా—అన్నపూర్ణ, ఆమె అత్తగారు సీతమ్మ అందు ముఖ్యులు.)

సీతమ్మ: (నీళ్లుతోడుకుంటూ) ఎవరే మీరు?

ఈరి: ఎరికలదాన్ని అమ్మా.

సీతమ్మ: ఎరికలదానివేకద! ఎవరోననుకున్నా లే.

ఈరి: ఎవరనుకున్నారండీ అమ్మగారూ!

సీతమ్మ: ఏమనుకుంటే ఏంలేవే. తోడుకో నీళ్ళు. ఏదో అడ్డమైనవాళ్ళూ బావిదగ్గరకు వస్తారనీ, మాలమాదిగలు ఈబావిని ముట్టుకోంచానికి వస్తారనీ విన్నానులే.

ఈరి: ఎందుకు ముట్టుకుంటారండీ. వాళ్ళకేం పొయ్యే కాలం!

సీతమ్మ: గాంధీగారట. ఆయనచెప్పారట కులబేధాలుండరాదని. అల్లా వుంటేనేగాని స్వరాజ్యం రాదట.

మంగమ్మ: ఆయనకేం పోయేకాలం సీతమ్మొదినా.

సీతమ్మ: అల్లా అనబోకు వదినా. యిది కలికాలం. కలికాలంలో కులధర్మాలు నశిస్తాయని శాస్త్రాలు ఇదివరకే వ్రాశారట. ఆయన్నంటే ఏంలాభం. మాలమాదిగలను పిలిచి ఆయనట, "ఒరే మీరుకూడ

శుభ్రంగా వుండండి. మాంసంఅవీ తినకండి. తాగి తందనాలేయకండి. మీది తక్కువకుల మనుకోవద్దు. భగవంతుడు అన్ని కులాలవాళ్ళనీ ఒక్కవిధంగానే అనుగ్రహిస్తా” డని బోధిస్తున్నారట.

మంగమ్మ: అయ్యోనాతల్లీ! అవ్వా వాళ్ళకు చెప్పాల్సిన మాటలు. వాళ్లుకూడా అంతా చక్కగా తలనువ్వుకొని చీరా, రవికా వేసుకొని శుభ్రంగా తయారైతే యికను ఇది మాలదనీ, ఇది బోగందనీ, యిది ఎరికలదనీ కనుక్కోటం ఎట్లా? మాలమాదిగోళ్ళకు చదువుకూడానా? చచ్చాం.

సీతమ్మ: ఇప్పుడు వాళ్లు చదువుకుంచున్నారట కూడాను.

మంగమ్మ: వాళ్ళమ్మకడుపు కాలా. చదువులే! ఏం పోయేకాలమమ్మా.

అన్నపూర్ణ: వాళ్లు చదువుకుని శుభ్రంగావుంటే నీకెందుకు కడుపుబ్బు.

మంగమ్మ: అప్పుడు మన ఎక్కువే ముంటుంది?

అన్నపూర్ణ: ఇప్పుడుమాత్రం నీ ఎక్కువేమిటి? మనం మాత్రం చదువుకున్నామా యేడిశామా. పొట్ట పొడిచినా అక్షరంముక్క లేదు.

మంగమ్మ: నీకూడా పుట్టిందాఏం ఈపాడు బుద్ధి.

సీతమ్మొదినా చూచావా? కోడలు శోకల్లు.

సీతమ్మ: ఏంచేశేదమ్మా! అదీ వాళ్ళాయనతో జతే.

(మాల రత్తమ్మ కుండచంకనెట్టుకుని వచ్చి నిలబడింది. వెనకనే మరి అయిదారుగురు హరిజనస్త్రీలు వచ్చి నిలబడతారు కుండలు చేతబట్టి)

మంగమ్మ: ఎవరే మీరు?

రత్తమ్మ: కనబట్టంలేదండీ? మీమోస్తరు ఆడవాళ్ళం.

మంగమ్మ: మీ కులమేమిటంటే అట్లా మాట్లాడుతావేమిటే. పెద్దాచిన్నా లేదూ!

రత్తమ్మ: కులానికేమి లెండి. మమ్మల్ని మాలలంటారు.

మంగమ్మ: అట్లాగా. అయితే దూరంగావుండు. నీ దుంపతెగ. మీదకొస్తున్నావేమే! అయినా యిక్కడికొచ్చావెందుకు?

రత్తమ్మ: మా బావిలో నీళ్లెండిపోయినాయండీ. నీళ్లేక మలమల మాడిపోతున్నాము.

మంగమ్మ: మాడిపోతుంటే వూరిబావి ముట్టుకుని మైల పడేస్తావుషే. ఏమమ్మోయి సీతమ్మొదినా! నువ్వు చెప్పినంతా అయింది.

రత్తమ్మ: మరేంజెయ్యమంటారు? చస్తామా, ప్రాణాలు నిల్పుకోవాలె. ఊరి ముట్టుకోటంలేదండీ. వాళ్ళకంటే

మేమేం తీసిపోయ్యాం!

మంగమ్మ: ఓసి నీ వాదన మండ. నీ కెంత పొగరే!

రత్నమ్మ: మాటలు మిగలకండి. మాలలూ మనుష్యులే. వాళ్ళూ వుప్పూ కారం తింటారు. ఇది సర్కారు బావి. మీ సొంతంకాదు. ఇందులో నీళ్లు తోడుకుం టానికి మాకూ హక్కుంది.

మంగమ్మ: ఓసి నీహక్కుమండ. మాలముండకు ఎంత...

రత్నమ్మ: యింకో మాటు చెబుతున్నానండీ. మేమూ వుప్పూకారం తినేవాళ్ళమేనని. మాటలు మిగిలితే పడం. మాలలంత తీసేశారా?

మాలమాలయటంచు తూలనాడుటెగాని
మాల కష్టపుపంట మీకు వంట
మాలమాలయటంచు తూలనాడుటెగాని
మాలడొడికిన బట్ట మీకు కట్ట
మాలమాలయటంచు తూలనాడుటెగాని
మాలదేసిన కట్టె లేల ముట్ట?
మాలమాలయటంచు తూలనాడుటెగాని
అవసానమునజేర్చు సతడె చిచ్చు

అట్టి నీ మాల సోదరులైనవారి
మాలలంచును గర్హింప మాన్యమౌనె
మాలకర్థంబు తెలియని మందురాల!
మాలజాతిని నిరసింప మానుమింక.

మంగమ్మ: అయితే బావి ముట్టుకోవాలనే వచ్చారటే మీరంతా?

రత్తమ్మ: ఎక్కడా ఒక్క చుక్కైనా నీరులేదు. మమ్మల్నందర్నీ చావమంటారా?

మంగమ్మ: చస్తారో బతుకుతారో అది మీ యిష్టం. బ్రాహ్మణబావి ముట్టుకుంటానికి వీల్లేదు.

రత్తమ్మ: బావుల్లోవర్ణబేధం లేదండీ. మేం నీళ్ళు తోడుకు తీరతాం. రండే.

మంగమ్మ: ఓసి దొంగముండా ముట్టుకో చూద్దాం. తర్వాత సంగతాలోచించుకో. వూళ్ళో నలుగురూ కలిసి నిన్నూ నీ వాళ్ళనూ చావచితక్కొడతారు. తప్పుడు ముండా!

రత్తమ్మ: ఎన్నిసార్లు చెప్పినా నీకు బుద్ధిలేదమ్మా తిడతావు! నీవే తప్పుడుముండవు.

మంగమ్మ: సీతమ్మా! అన్నపూర్ణా! వెళ్ళిపోతా రేమమ్మా.

వాళ్లు: ఏంచేస్తాం వెళ్ళిపోక.

మంగమ్మ: నేనూ వస్తున్నాను ఆగండర్రా. ఇంటికెళ్ళి వూళ్ళోచెప్పి ఈ ముండలతోలు వొలిపిస్తా చూడండి.

మాలవాళ్లు: ఊఁ! అన్నీ మినికావులే.

(మాలలు నీళ్లు తోడుకుని నవ్వుతూ వెళ్ళిపోతారు.)

## మూడో రంగం

(సాయంకాలం నాలుగుగంటలవేళ నాలుగుబజార్లు కలిసినచోటు. ఒక ప్రక్కగా పెద్ద మర్రిచెట్టుక్రింద గచ్చుచేసి వుంటుంది, పెండలు చుట్టూ దిమ్మగా. కమ్మసెత్తందార్లు కోటయ్య, వీరయ్య, సుబ్బారావు, పూర్ణయ్యశాస్త్రీ, కోమటిగురవయ్యా, పూజారినాంచారయ్యా, షేక్ మొహిద్దీన్‌సాహేబూ దిమ్మమీద కూర్చుని వుంటారు. పూర్ణయ్యశాస్త్రీ సాగిస్తాడు సంభాషణ.)

శాస్త్రి: గాంధీగారు మహాత్ముడన్నారే ఆయనపెట్టిందే ఈ పెటకం.

వీరయ్య: ఆయనేంజేశాడండీ?

శాస్త్రి: మరి వీళ్ళకింత తెలివి ఎక్కడిది? ఏనాడైనా మాలమాదిగలకు ఇంత ధైర్యముందీ! వాళ్ళదగ్గర కెళ్ళి నాంగనా శుభ్రంగావుండండ్రా. మనంఅంతా ఒకటే. తాగబోకండి. చదూవుకోండి. మా నెత్తినెక్కండి. అని ఎందుకు చెప్పాలె. అట్లా చెప్పబట్టే ఈ గతి కొచ్చింది.

కోటయ్య: వీళ్ళ పొగరుతీయ; వాళ్ళలో ఎంతకట్టు కుదిరిందయ్యా! ఒక దెబ్బన తాగుడు మానేశారు. వున్నవాళ్లు మనమోస్తారే కందిపప్పూ, కూరలూ తింటారంట. లేకపోతే ఏ బచ్చలాకో బలుసాకో యింత

వండుకుని తిని సుభ్రంగా వుంటున్నారట.

సుబ్బారావు: జిల్లాబోర్డువారు 25 ఏళ్ళమీద తీర్చుకో మని అప్పిచ్చారు. తాటిపాకలైనా లైనుగాతీర్చి చక్కగా వేసుకున్నారు. ఇప్పుడు గూడెం ఆశ్రమం లాగుంది. కాళీస్థలాల్లో బాతిమొక్కలూ, మందార మొక్కలూ చూస్తే ఎంత అందంగా వున్నాయను కున్నారు?

కోటయ్య: అయితే తాగుడు పూర్తిగా మానేసి నట్టేనా?

సుబ్బారావు: చాలావరకు మానేసినట్టే.

శాస్త్రి: బోర్డువాళ్ళకేం పొయ్యేకాలం. వాళ్ళకు ప్రత్యే కం బడిపెట్టి చదువుతున్నారట:

సుబ్బారావు: వాళ్లు చదివి బాగుపట్టం మంచిదేలెండి.

వీరయ్య: దాని కేంగాని బావి ముట్టుకున్నారుగందా. ఇక మన గతేమిటి?

కోటయ్య: ఎవరాముట్టుకుంది?

శాస్త్రి: రత్తి.

కోటయ్య: కనకాయి పెళ్ళాం రత్తే!

శాస్త్రి: కనకాయ కనకాయగా వున్నాడూ? వాడిప్పుడు కన్నమదాసైనాడు.

కోటయ్య: కన్నమ్మదాసా? వీపు బ్రద్దలు కొడితేసరి. దాసూ గీసూ వదుల్తుంది.

గురవయ్య: వాణ్ణి కొట్టడం ఎందుకు? దాని దగ్గరుంది ఏమున్నా. మంగమ్మగార్ని ముండాఅంటే ముండా అందిట.

కోటయ్య: ఎదురు తిరిగి తిట్టిందిగా? దాని తస్సాదియ్య. సుబ్బారావూ ఏమిటో బాగుచెయ్యాలంటావు. యిదే నా? నువ్వూరుకో. రేపుదాన్ని బయటికి లాగి సిగకో య్యక పోతే చూసుకో.

శాస్త్రి: సున్నంలో కెముక లేకండా పొడిచినా పాపం లేదు.

గురవయ్య: పొడవాల్సిందే. తప్పుడుచేష్టలు; తప్పుడు చేష్టలని.

సుబ్బారావు: ఏమిటోయ్! మహా పొడవాలంటున్నావు. ఏం జేసిందోయ్ అది.

గురవయ్య: యింకేచెయ్యాలె. కోమట్లు బాంబలు తాగే మంచి నీళ్ళబావి ముట్టుకుంది చాలదూ.

వీరయ్య: ఆలోచిస్తాకేంటోయ్. లేచెళ్ళి నాల్గుతన్నక.

సుబ్బారావు: కాస్త తమాయించండి. అది బావిముట్టు కుంటే తప్పొచ్చిందీ. దాని చెల్లెలు ఎంకిని......

నాంచారయ్య: మన కొంటకు సుబ్బారావుగారూ! అనవసరపుమాటలు.

కోటయ్య: శివుడి బావిలో ఏమన్నా నీళ్ళున్నాయా? నాంచారయ్యా?

నాంచారయ్య: ఒక్కచుక్క లేదు. రేపటినుంచి ఈశ్వరుడికి ఆ మాలనీళ్ళే అభిషేకం చేయాలి. ఎట్లాగా భగవంతుడా అని ఆలోచిస్తున్నాను.

సాహెబ్: ఇంకా నయం కాదూ నాంచారయ్యా. మహానందీ లేదూ, నందియాల్ దగ్గా. హక్కడా బహుత్ బడా గుడీ వుంది. దేముడినెత్తి మీద రోజూ నీళ్లుపోస్తారుట కదూ! అంద్కు హక్కడా హొక కోనేరుంది. బగానపల్లీ నవాబ్ సాహెబ్ హేట్కు హొచ్చి కాఫర్‌కా దేముడ్కి చూచి హొళ్ళు మండి ఆ కోనేర్ మే హుచ్చా చేశాడ్. నవాబ్‌కా హుచ్చ దేముడ్కి తానం.

నాంచారయ్య: ఆ వెధవకు కళ్ళు పోతయి ఎప్పుడో!

సాహెబ్: గుడీ మే దేముడ్కి వుంటేగదూ కళ్లుగిళ్లు పోయేంద్కు.

నాంచారయ్య: తురకమాటలూ నువ్వూను. చాలించు.

సాహెబ్: నాకీ కోపం వస్తే ...... నేను...మీ

గుడీ మే దేముడూ వున్నాడ్ బోలో. దేముడూ హుంకేబోగం దాన్కీ......

నాంచారయ్య: ఇదిగో సాయిబూ చూడు. మాట.

వీరయ్య: మధ్య ఈ గోలేమిటి? అయితే రేపటినుంచి మనమూ నీళ్లు త్రాగాల్సిందేనా?

నాంచారయ్య: శివుడి బావి పూడికతీయించండి.

వీరయ్య: అదిసరే! యివ్వాళ యిదయింది. రేపు యింకో టవుతుంది. రత్తికి తగినశాస్తి చెయ్యాలి.

సుబ్బారావు: కొంచెం న్యాయం అన్యాయం ఆలోచించండి. ఆసమయములో వాళ్ళ నేమి చెయ్యమంటారు. అయినా అది చేసిన తప్పేమిటి? నీళ్లు తోడుకుంటానందీ. ఆమాత్రానికి మంగమ్మగారు తిట్టొచ్చా?

వీరయ్య: తిడితేనేం? మాలదాన్ని తిడితే మాత్రం మళ్ళీ తిడుతుందా బ్రాహ్మల్ని. దాన్ని చీల్చినా పాపముందిరా?

కోటయ్య: అదే నేననేదీ. ఇవ్వాళ ఆమెనంటే రేపు మనల్నంటుంది. మనం వాళ్ళచేతేంపని చేయించుకోగలం.

గురవయ్య: కమతగాళ్ళని తిడితే పడుండేవాళ్లుగదయ్యా! యిట్లాగయితే మనమేం నిగ్గుతాం.

కోటయ్య: చూసుకో తల్లీముండామొయ్యా. మాలపల్లి

అంతా తగులబెట్టకపోతే. వెధవలకు యింతచేటా!

సుబ్బారావు: బాబాయి! అంతతొందర పడతావేం. వూరికేవాళ్ళను చీల్చేస్తాం, పొడిచేస్తాం అంటే మాటలా. అయినా మనమంతా ఏదో వాళ్ళ బాగోగులు విచారించి వాళ్ళూ మనలాంటివాళ్ళేనని, కలిగినవాళ్ళం లేనివాళ్ళకు సాయపడాలిగాని యిదేం ఘోరం! కొంచెం ఆలోచించు. వాళ్ళంతా కట్టుగా వున్నారు. అంతా ఏకమైతే......

కోటయ్య: ఏకం కావటమే! యిదుగో చూడు; వాళ్ళ ప్రాణాలు నా గుప్పెట్లో వున్నై. అందులోనూ కనికిగాడికి ఈ సంవత్సరం నా పొలం కౌలుకియ్యకపోతే మాడి చావాల్సిందే.

శాస్త్రి: ఇంతకూ గాంధీగారు వాళ్ళకు చెప్పడంవచ్చింది. అందరిచేతా మాలకూడు తినిపిస్తున్నాడు.

కోటయ్య: నీ కొడుకు నీ వూరుకోవయ్యా శాస్త్రుల్లూ. ఏ గాంధివస్తాడో నే చూస్తాగా. (అని వెళ్ళిపోతాడు)

గురవయ్య: కోటయ్య అసాధ్యుడు. ఎవరిదో పుచ్చెగురుతుంది.

సాహేబ్: కోటయ్యకీ వాళ్లు పచ్చడి పచ్చడీ చేస్తార్ నాకీ తెలుసు.

సుబ్బారావు: బలే బాగుంది. వూరంతా ఏకమై ఇదా చేసేది. పేదవాళ్ళను పీడించేందుకు ఆలోచనలా!

గొప్పబాబులు పేదల గోడుచూచి
సాయమేమియు చేయక జాలిలేక
వారి ధనమద బలమంత వీరిపైని
జూపి కొట్టైద రదలించి క్రూరబుద్ధి.

(అంతా వెళ్ళిపోతారు.)

# రెండో అంకం

## ఒకటో రంగం

(మాల గూడెం. తీర్చినట్లున్న వీధులు. వీధికి రెండు ప్రక్కలా చక్కని ఒక్కమాదిరి తాటాకుల పాకలు. ప్రతియింటిముందూ కాళీ స్థలాలలో బంతి, మందార పూల మొక్కలుంటాయి. వీధులు చాలా శుభ్రంగా వుంటాయి. గూడెంఅంతా ఒకఆర్య ఆశ్రమంలాగా కనబడుతుంది. కన్నమదాసు ఇంటిముందు కాళీస్థలం. కన్నమదాసు నీరు కావి పంచలు ధరించి ముఖాన నామాలు, మెళ్ళో రుద్రాక్షమాలా కలిగి ప్రవేశిస్తాడు. అతని వెనుక వెంకట—సుబ్బదాసులు వస్తారు)

కన్నమదాసు: హరి, ఓంహరి, ఓంహరి.

వెంకట—సుబ్బదాసులు: ఓంహరి, ఓంహరి, ఓంహరి.

(రత్తి—యెంకి—సూరి రత్నావళి రంగుచీరెలు కట్టుకుని వస్తారు. కొప్పుల్లో మందారపువ్వులు పెట్టుకుంటారు)

కన్నమదాసు: రత్తీ మూడువీధులూ శుభ్రంగా వూడ్చి వున్నాయా?

రత్తి: ఆఁ! మంగామకు సుస్తీగావుంటే సూరీ నేనూ పోయి వూడ్చివచ్చాం.

కన్నమదాసు: వెంకటదాసూ! బగమంతుడి దయవల్ల

మనం అనుకున్న పనిసాగుతూనేవుంది. కాని మర్రి క్రింద మల్లిగాడు మాత్రం తాగుడు మానటం లేదు. ఎంత చెప్పినా వినటం లేదు. వాడి పెళ్ళాం సూరి గడ్డి కోసి అమ్ముకుని తెచ్చే పావలాలో బేడా కాజేసి తాగేస్తున్నాడు.

రత్తమ్మ: నాడియింటిముందు చేపొట్టా, ఎండు బొమి కలూ పోశాడ్రా. మే మెత్తి పోస్తాంటే నా గుమ్మం లో కాలెట్టద్దని కూకలేశాడు. నా గుడిసెకాడికి రావటానికి మీకేంపని అని కన్నెర్ర జేసిండు.

కన్నమదాసు: ఛీ! ఛీ! ఎన్నిసార్లు చెప్పినాయింతే. ఆ వెధవ తాగుడుమానడుగద! వీళ్ళకిదో పాడుబుద్ధి. మనం అంతా వెళ్ళి బ్రతిమలాడి చెప్పుదాం రండిరా.

రత్తమ్మ: బతిమలాడితే యింటాడంట్రా. ఆడికి కోటయ్య బాగా పురెక్కించాడు. నీ మాట యినొద్దని చెప్పా డంట్రా.

సూరి: అంతేనా; కనకయ్య కమతం చేస్తున్న రెండెక రాలకుంటా ఈ సంవత్సరం మావోడికిస్తానని ఆశ పెట్టాట్ట. అందుకనే ఈడి కులుకు.

కన్నమదాసు: నా నోటికాడి కూడు తీసి ఆ తాగుబోతు వెధవ కిచ్చి బాగుపడిన్నాటికి చూద్దాంలే.

NATIONAL ARCHIVES LIBRARY
No. 3225
Date 4.4.72

సూరి: కన్నన్నయ్యా! ఈమాటిన్నావా? పలకలబావిలో నీళ్లు తోడిందని రత్తొదిన్ని కోస్తాను, నరుకుతాను అని కారాలు, మిరియాలు నూరుతున్నారంట. మా వోడు చూసుకో రత్తి పొగరణుగుతుందిలే, అంటు న్నాడు. ఈడికేం పొయ్యేకాలమో అయినోళ్ళతో యిరోదం పెట్టుకుంటున్నాడు.

కన్నమదాసు: కోటయ్యకు బుద్ధు జేరేస్తాడురా……
…ఎదవ! రత్తిని కొడతాడుగా.

రత్తి:శివుడాజ్ఞలేనిదే చీమైనా కుట్టలేదర్రా.

వెంకటదాసు: రత్తి వొంటిమీద చేయ్యేసి మళ్ళీ కంట బడ్తాడా? పాతేసి పూడ్చి పెట్టనూ!

కన్నమదాసు: ఖూనీ చేశావని నిన్నురి తీస్తారోయ్.

వెంకటదాసు: ఓస్, తీశారులే. తీస్తారనుకో. ఏం, తీస్తే ఎదవ ప్రాణం పోతేనేంరా, అన్యాయం జరుగుతుంటే చూత్తుండ మంటావా.

సుబ్బదాసు: మాలాళ్లు ముట్టుకున్న నీళ్లు ముట్టడు గా మోసు. మరి మల్లిగాడు తెచ్చిన సారానీళ్లెట్టా తా గుతాడో. ఆటికంటె తీశాయి గొంవాలు మనం ముట్టుకున్న నీళ్లు!

వెంకటదాసు: ఆడిబ్రతుకు తగలెయ్యా. లచ్చినీ……

కన్నమదాసు: వుండడ్రా. తొందరపడతా రెందుకు. ఏంజరుగుతుందో చూస్తుండండి.

సుబ్బదాసు: కాకపోతే ఈసమత్సరం నీకు కుంట కాలు కియ్యాల్రా.

కన్నమదాసు: అస్సెల్లే.

రత్తమ్మ: బారెడు పొద్దెక్కింది. కాస్త బువ్వతిని కోత కెడతారా.

కన్నమదాసు: వెళ్లవే. రత్తీ! నేనూ పనిలోకి పోవాలి.

అందరూ: పొద్దెక్కింది. ఎడదాం.

(అంటూ వెళ్ళి పోతారు)

## రెండో రంగం

(శివాలయం కోనేటిగట్టుమీద సుందరం, నాంచారయ్య, కోటయ్య, వీరయ్య. గురవయ్య, సుబ్బారావూ, కూర్చునుంటారు. వెన్నెలరాత్రి. ఎనిమిది గంటలసమయం. ధ్వజస్థంభందగ్గర అఖండం వెల్గుతూవుంటుంది. సమీపంలోనే వున్న వివిధ పుష్పజాతుల కమ్మని వాసనలు పిల్ల తెమ్మెరలతో పాటు సోకి ప్రాణాలకి హాయి గొల్పుతూ వుంటై)

నాంచారయ్య: ఈ సంవత్సరం శివరాత్రికి రుద్రాభిషేకం, తైలాభిషేకం, ద్వాదశి బ్రాహ్మణ సమారాధనా చెయ్యడానికి ఏం ఏర్పాటుచేస్తారో వూరిపెద్దలు. అవతల రాములవారి కళ్యాణం జోరుగా చేస్తారట. మనం వూరుకుంటే తలవంపులు. శివభక్తులే వున్నారు; గుళ్ళో ఆయనే వున్నాడు.

సుందరం: ఎందుకయ్యా యివన్నీ చేయడం?

నాంచారయ్య: శాంతి. గ్రామానికి క్షేమం.

(బీడీ పీల్చుకుంటూ సాహేబు ప్రవేశించుతూనే)

సాహేబు: గ్రామానికేకాక నాంచారయ్యకు కూడా సేమం కదండీ.

సుందరం: గుడి మాన్యాలు ఆదాయమూ, ఖర్చెంత అవుతున్నదీ, ఎంతమిగులుతున్నదీ, ఏమన్నా లెక్కా

డొక్కా— వుందా?

నాంచారయ్య: మాన్యం మన్నాను. నాలుగు రాళ్లొస్తే అఖండం వెలిగించడానికి నూనెకూ, కార్తీక దీపానికీ జ్వాలాతోరణానికీ సరిపోతుంది.

సాహెబ్: దానిమాట చెప్పవేం.

నాంచారయ్య: దేనిమాటోయ్ సాయిబూ. నీవూరుకో. నీకేం తెలుసని.

సుందరం: అఖండం ఆర్పేసి నూనె కాజేస్తున్నావటగా!

నాంచారయ్య: అయ్యో! అయ్యో! దేవుడికి అపచారం చేస్తానండీ? ఎవరీముక్క— మీతో చెప్పింది. ఏమోయ్ సాహేబూ తెల్లవార్లూ అఖండం వెలిగివుండడం నీవు చూస్తున్నావు కావూ!

సాహేబు: హల్లా, హల్లా, అబద్ధంమాట్కే— ఆడాకూడ్దూ మాఁరాజ్. రాత్రీహంతా సబ్— హక్దా దీపంవుంటం నాకీ చూస్తూనేవున్నాన్. మొన్నరాత్రి పది పన్నెండు హైంది. దీపం హుంది. నాకీ బీడీకూడా ఎల్లించుకున్నాన్ గదూ నాంచారయ్యా నీవూ చూశావ్ లేదూ!

వీరయ్య: ఓరి నీ దుంపతెగా. అదేమిట్రా అఖండానికి బీడీ వెల్గించావూఁ! నీకేం మతిపోయిందా.

సాహేబు: నాంచారయ్యా హెల్గించుకోమంటే హెల్గించానండీ. నాకీ కోపంపడితే ఏమిచేసేది మారాజ్!

సుబ్బారావు: నాంచారయ్యా అదేమిటోయ్!

నాంచారయ్య: సాహెబ్ మాటలకేం లెండి. తెలిసీ తెలియని మాటలు. ఇంతకీ ఈ సంవత్సరం వుత్సవం జరిపేటట్టా జరపనట్టా.

సాహెబ్: బాగాజరగాలె. మాకీ భీ చూడాలె, భోగం ఆట జరగాలె, మజాగా వుండాలె.

సుబ్బారావు: భగవంతుని సన్నిధిలోకి అపవిత్రోద్దేశాలను కలిగించే భోగం వాళ్లు రాకూడదని నా వుద్దేశ్యం.

నాంచారయ్య: వాళ్లెట్లా బతకాలె. గుడిసేవ చేయటం అనాదినుంచీ వాళ్ళ కాచారంగదా!

సాహెబ్: భోగం వాళ్ళూ రాత్రిళ్లు రావచ్చునా?

నాంచారయ్య: సాహెబూ నువ్వూవూరుకో. నీ వెక్కడ దొరికావోయ్.

సుందరం: రాత్రిళ్లురావటమేమిటి సాహెబూ.

సాహెబ్: నాంచారయ్యా నరహర్కీ- రాత్రిళ్లు హిక్క-డికీ పిలిపించి మజా చేస్తార్

సుందరం: తెల్లపోతావేం నాచారయ్యా!

గురవయ్య: ఏడిచినట్లేవుంది వ్యవహారం. నేనూ విన్నా. అమ్మవారి బంగారు వడ్డాణం కాజేసి బోగందాని కిచ్చావుటగా!

వీరయ్య: యిదా నాంచారయ్యా చేసేపని. మేము ఏదో భక్తితో అమ్మవారికి యిచ్చినపూలు నీ బోగందాని కొప్పుల్లోకి పోతున్నాయీ. మేము తలలొంచి ఇచ్చిన కానుకలు నీ ముండను పోషించటానికా?

సుందరం: ఏడ్చినట్లేవుంది. మన భక్తి, ఈ దేవాలయా లలో దేముడుగాని దైవబలం గానివుంటే యిటువంటి పనులు, ఘోరకృత్యాలు నిరాటంకంగా జరుగు తాయీ, మన కెందుకొచ్చిన ట్లీ దేవాలయాలు, పాపపంకాలూ, భయంకర గుహలూను అసలు.

కోటయ్య: పైగా శివరాత్రి వుత్సవం చేయాలట. వుత్సవం.

సుందరం: సుబ్బారావూ, గొప్పగొప్ప దేవాలయాలని పేరేగాని వాటిల్లో జరిగేవన్నీ హేయమైన పాప కృత్యాలేసుమా! తిరుపతి దేవాలయమహంతు అయిదా రుగురు ముండల్తో కాపురంచేస్తూ చెప్పరాని దుర్వ్యయం చేస్తున్నట్లు పత్రికల్లో చదివాము. మంగళగిరి, కోటప్పకొండ, గోవాడ, పొన్నూరు మొదలయిన

తిరణాలకు దేవుడి వుత్సవాలు చూడ్డానికని వెళ్ళి దేవాలయాల ప్రాకారాల్లోనూ, గుళ్ళ వెనకాలా, చెట్ల క్రిందా ఆడదీ మొగాడూ చేరి ఎట్టి నీచపు పనులు చేస్తున్నా, దేవుళ్ళమెళ్ళోవి తెంచుకుంటున్నా, మరే ఛండాలం చేసినా దేవుడేవుంటే చూస్తూ వూరుకుంటాడా? పూజారి దేవుడిమెళ్ళో హారాలు తీసికెళ్ళి వేశ్యలకిస్తుంటే దేవుడు మూగమొద్దులా వూరకే చూస్తుండకపోతే వాడి మాడు పగలగొట్టరాదూ? విగ్రహంమెళ్ళో వస్తువులు తీస్తుండే సమయంలో ఒక్కసారి అలాంటి వాడి మాడు రకీమని దేవుని మహాత్యంవల్లనే గనుక పగిల్తే మళ్ళీ అటువంటి పనులు జరుగుతవీ. వట్టిమాట. ఈ విగ్రహాల్లో మహత్తూ లేదు. గిహత్తూ లేదు. వీటిల్లో మహత్తుందనడం కేవలం మోసం. పూజారులు మొదలైనవాళ్లు బ్రతకడానికి ప్రచారంచేసిన వెర్రినమ్మకం.

దేవాలయంలోన
దేవుణ్ణి పెట్టించి
దేవులాడకుడయ్యా
మీరూ
కుళ్లువాసనగొట్టు
గుళ్ళల్లోతొంగున్న

దేవుళ్ళ చూడొద్దు
మీరూ
అభిషేకాలంటూను
డబ్బంతా తగలేసి
అల్లర్లు చేయొద్దు
మీరూ
తిన తిండి లేకుండి
తన్నుకొనువారికీ
దారేదో చూపండి
మీరూ

ఇంకో విషయం. మనవాళ్ళంతా మహా గొప్పగా చెప్పే సోమనాథపురంలో గుళ్ళోవున్న విగ్రహాన్ని గజినీమహమూదు గండ్రగొడ్డలితో మాడుబ్రద్దలు కొడుతుంటే సోమనాథు డేంను కూరుకోవాలి.

నాంచారయ్య: విగ్రహంలో వుండే మహత్తు నీకు కన బడుతుందా, మతంలో నమ్మకం లేనివాడికి.

సుందరం: ఎలెక్ట్రిసిటీవున్న తీగె వుక టుందనుకో. ఆవిషయం తెలిసినవాడు "అందులో ఎలెక్ట్రిసిటీ వుంది. ముట్టుకుంటే అపాయం జాగ్రత్త!" అంటా డనుకో. ఆ శక్తి కనపడకపోవడంచేత ఎవరైనా నమ్మకపోవచ్చు. కాని నమ్మకంలేక ముట్టుకుంటే ఒక్క— దెబ్బన చస్తాడు. ఏదీ అలాంటి శక్తి ఈవిగ్రహాల్లో

కోటయ్య: ఏదో లెండి పూర్వంనుంచీ వస్తున్నదీ ఆచారం.

సుందరం: ఏదీ? పూజారులు దేవునిమెళ్ళో హారాలు భోగంవాళ్ళ కివ్వడమా?

కోటయ్య: ఏదో దేముడనీ, వుత్సవాలనీ.

సుందరం: ఇన్నిసంగతులూ తెలిసికూడా మీరు దేముడికి వుత్సవాలు జరపాలని అనుకొంటే మీ ఇష్టం. నా వుద్దేశ్యం నేను చెప్పాను. కడుపు కన్నం, కట్టుకు బట్టా లేక తోటిమానవులు అలో లక్షణా అంటూ యేడుస్తుంటే పిచ్చిపిచ్చి ఆచారాలనీ మరేమిటోనసీ మీరు చేసే కాస్తధనవ్యయమూ దేవుళ్ల వుత్సవాలకూ వాటికీ పెట్టి సంఘంలో ఇంకా దురాచారాలనీ, సోమరితనాన్నీ పెంచుతున్నారు. మీరిట్లా మూఢనమ్మకంతో కానుక లిస్తుంటే పూజార్లూ వాళ్లూ సోమరులై వుంపుడుకత్తెలను పోషింపక ఏం జేస్తారు?

సాహేబు: నాకీ భీ అదే అంటాను. చెప్పాన్ కాదూ నాంచారయ్యా— సరహక్కీ.........

కోటయ్య, వీరయ్య: మీరందరూ మరీ అడ్డగోలు. ఏదో నాలుగు మాటలు నేర్చి ఇల్లాగే మాట్లాడుతారులే.

సుందరం: సరే మీయిష్టం, తరతరాలనుంచీ వున్న ఈ

మైకం అప్పుడే వదుల్తుంది. కాని నేను మాత్రం మీతో ఎన్నటికీ ఏకీభవించను.

పేదలరక్తమాంసముల
    పెంపువహించి దయారసాత్మతా
స్పాద దరిద్రులైన ధన
    వంతుల పెద్దరికమ్ముకై మతో
న్మాదము పెంచు దేవునికి
    మారుగ నిల్చిన రాతిబొమ్మలం
దూదర వోవు పాడుపను
    లొకక్క ని మేషము సైపనాయెదన్.

## మూడో రంగం

(మాలపల్లె. కన్నమదాసు కుటీరం ముందువరండాలో ఒక ఎత్తు పీటమీద సుందరం కూర్చునుంటాడు. అతనిచుట్టూ కన్నమ, వెంకట, సుబ్బదాసులూ, రత్తి, సూరీ, ఇంకా ఇతరులూ, చాపమీద కూర్చునుంటారు.)

సుందరం: కన్నమదాసూ! మీ వాళ్ళంతా త్రాగుడూ అవీ మాని పరిశుభ్రంగా వున్నట్టేనా?

కన్నమదాసు: మల్లిగాడు తప్ప అంతా తమరు సెల విచ్చినట్టె నడుచుకుంటున్నారండి.

సుందరం: మీవాళ్ళంతా బడికి శ్రద్ధగా వస్తున్నారా? రాత్రిళ్లు తీరికగానే వుంటుందిగా!

వెంకటదాసు: పిల్లలు బాగానే వస్తున్నారుగాని పెద్దవాళ్ళింకా చదువెందుకు మనకని రావటంలేదండి.

సుందరం: అట్లాకాదు. పెద్దవాళ్లైతేమాత్రం ఎందుకు చదువుకోకూడదు. అందరూ శ్రద్ధగా చదువుకుని విషయాలు తెల్సుకోవలసిందే. రానివాళ్ళ కుత్సాహము కల్పించి రప్పించండి.

కన్నమదాసు: అలాగేలెండి. అయితే సుందరంగారూ! నిన్న సుబ్బారావుగారు "శివుడిగుళ్ళో ప్రవేశించండి. వూళ్ళో కమ్మోళ్ళని వాళ్ళని నేనే ఒప్పిస్తాను."

అన్నారు. గాంధీగారిని కూడా తీసుకొస్తారట. మేమాలోచించి చెపుతామన్నాము. అయితే ఏమండీ! మరి పెద్దోర్ణాలవా రూరుకుంటారూ?

సుంగరం: దాసూ! వాళ్ళూరుకున్నా వూరుకోపోయినా ఎందుకు అందులోకెళ్ళడం. అందులో ఏముంది? ఇన్నాళ్ళనుంచి చూస్తున్నారుగదా ఎవరికన్నా కనిపించాడూ దేవుడు? అదో భ్రమలో పడటంకాని.

సుబ్బదాసు: అదేమిటండీ అలాగంటున్నారు? దేముడే లేడూ? మరి మీవోరంతా గుళ్ళోకెళ్ళి పూజిత్తారెందుకండి? మేమూ అట్టాగే తానంచేసి గుళ్ళోకెళ్ళి పూజ చేస్తే నేమండీ?

సుందరం: మీరూ స్నానం చేసి శుభ్రంగా వుండాలికాని గుడికెందుకు? పూజార్లు బతకడానిగ్గాని, అసలు దేము డెక్కడున్నాడోయ్! చూడు మీరంతా సరిగా అన్నం బట్టా లేక అల్లాడుతున్నారుగదా. మీరిలా మాడుతుంటే అభిషేకాలకనీ, వుత్సవాలకనీ సొమ్ము ఖర్చు పెట్టించే దేవుడు మీ కెందుకు చెప్పు? మీ కడుపునిండి సుఖంకలిగే మార్గమేదో చూడాలిగాని, కలిగినోళ్లను దగ్గరకుచేర్చి మిమ్మల్ని దూరంగా తగిలే దేవునికోసం దేవులాట్టం ఎందుకు?

కన్నమదాసు: నిజమే.

సూరి: మరి సుందరయ్య గోరూ, మొన్ననూ రత్తి మీ బావిలో నీళ్లు తోడిందని వూళ్ళోవారంతా దాన్ని తన్నాలి, పొడవా లంటున్నారంట. మేమంటుకుంటే ఏం పోయిందండీ?

కన్నమదాసు: ఆ పెత్తందారు కోటయ్య గారు, మరీ ఎగిరెగిరి పడ్డాట్ట బాబూ. ఇట్టాగయితే మరిమేం బతికే దెల్లాగండీ.

సుందరం: నిజమే. అదంతా కేవల మన్యాయము. మీలో మీ కైకమత్యం లేక, మీశక్తిని గ్రహించక అల్లాడుతున్న మిమ్మల్ని, డబ్బుండి పెద్దవర్గాలవాళ్ళమని చెప్పుకునే వాళ్ళంతా అలాగే హీనంగా చూస్తారు. కాని మీరు త్వరపడక నీచ వృత్తులు మాని, కట్టుబాటు కలిగివుంటే మిమ్మల్నెవరూ ఏమీ చేయలేరు. మరోసంగతి. మీకక్కావలసిన సరుకంటూ వూళ్ళో దుకాణంలో కొంటున్నారే అది చాలా దగాదుగ బేరం. మీకన్ని వస్తువులూ, చౌకగా దొరికేందుకు నే నొక ఏర్పాటు చేస్తాను. మీలో ఓపికగల వాడొకడు గూడెంలోనే దుకాణంపెట్టాలి. అందుకు కావసిన పెట్టుబడి నా పూచీ మీద సహకారసంఘ

ము లోనుంచి వచ్చేఏర్పాటు చేస్తాను. ఆ దుకాణం లో కొద్ది లాభం వేసుకుని సరుకులు అమ్మాలి. మీరు పూళ్ళో కోమటి దుకాణంలో ఒకఅణాకి కొనుక్కునేది ఇక్కడ ముక్కానీకే కొనుక్కోవచ్చు. పైగా మీలో ఒకనికి అంటే ఆదుకాణం నడిపేవానికి హాయిగ గడిచిపోతుంది. ఆభారం మోసేవాడు మాత్రం ఎప్పటికప్పుడు నాకు లెక్కలు చెప్తూవుండాలి. అతనికి సలహాయిస్తూ నే నజమాయిషీ కనుక్కుంటూ వుంటాను. ఏమంటారు? ఆలోచించి ఎవర్నో వకర్ని ఏర్పాటు చేయండి.

కన్నమదాసు: అలాగేనండి. మీరు చెప్పటం, జరక్కపోవడమూనా? మీవంటి వారు మాకు సాయం చేస్తుంటే మా కేం కొదువ?

సుందరం: ఆఁ అందులో నాసాయమేముందిలే. అయితే రోజూ పత్రికలు తెచ్చి చదువుకోమన్నాను. ఎవరూ తెచ్చు కోవడం లేదేం.

రత్తి: బాబూ పత్రికలంటే జ్ఞాపక మొచ్చింది. మొన్న సుబ్బారావుగారు ఏదో అరిజన పత్రికంట మా వోడికిచ్చారు. అది చదివిండు. అందులో మా మాలదే దాని కతొకటి ఏం చక్కగ రాసిందండి. అట్టాటియ్యి

మల్లీ మల్లీ యినబుద్దౌతుందండీ.

సుందరం: దాసూ! రోజూనాకు వచ్చేపత్రికలు చదువు కున్న మీబోటివాళ్లు అందరికీ చదివి వినిపిస్తూం డండి. అదిచాలా మంచిది.

వెంకటదాసు: అవు నే నాకు బలే వుశారండి. మీ రియ్యాలిగాని వీళ్ళందర్కీ చదివిచదివి విన్పిస్తానండీ.

సుందరం: సరే ప్రొద్దెక్కింది. నేవెళతాను. మీరంతా వుత్సాహంగా వుండండి.

రత్తి: ఎంకటదాసూ! మీ మేనత్తకొడుకు తెనాల్లో నేర్చుకొచ్చుకున్న పాట నీ కొచ్చిందన్నావు. సుంద రంగా రింటారు. అందరం కలిసి పాడదామా?

వెంకటదాసు: నిజమే. నే చెపుతా మీ రంతా అనండి.

కూలిలందరు ఏకమయితే,
కూటికీ తరు గేమిరా
కూలివాండ్లలోనె బల మీ
కాలమందున నుండెరా

కూలివాండ్లమైన మనకు
కులములెందుకు తెలుపరా
కూలివాండ్లమైన మనము
కలసియుందము సోదరా;

అన్నా! కూలీ లేకము కావలెరా॥

కష్టపడి యీ మేడలన్నీ
కట్టినది మనమేకదా
కష్టపడి యీ ఫ్యాక్టరీలు
కట్టి వారల కిస్తిమి

కష్టజీవులమైన మనకు
గుడిసెలే గతియాయెరా
కష్టపడి పని జేయుచున్నను
కడుపునిండుట లేదురా

అన్నా! కూలీ లేకము కావలెరా॥

ఎండవానల కోర్చి మనము
కండలను కరగించియు
దండిగా రక రకములైన
ధాన్యముల పండిస్తిమి

పండిన పంటంత సోమరి
పోతులకు తెచ్చిస్తిమి
తిండిలేకను చెట్టుగుట్టల
తిరుగుతూ మన ముంటిమి;

అన్నా! కూలీ లేకము కావలెరా॥

మనము గుడ్డలు నేసియిస్తే
వాళ్ళు కట్టూ కొంటిరి
మనము యిండ్లు కట్టియిస్తే
వాళ్ళు కాపురముండిరి

మనము పండిస్తేను పంటను
వాళ్ళు అన్నము తింటిరి
మనము కష్టము చేయుచుంటే
వాళ్ళు సుఖముగ నుండిరి;
అన్నా! కూలీ లేకము కావలెరా॥

మనము మనుజుల మన్న సంగతి
మరచిపోయిరి వారలు
మనము చేసినకష్టమంతా
మంటలో కలిపేసిరి

మనము మూఢులనుచు పైగా
మాటలెన్నో పల్కిరి
కనికరము సుంతైన లేకను
కఠినముగ బాధించిరి;

అన్నా! కూలీలేకము కావలెరా॥

ఒకడు అన్నము తినుట యెందుకు
ఒకడు మాడుట యెందుకు
ఒకడు మేడలో యుండు టెందుకు
ఒకడు గుడిసెలో యెందుకు;

ఒకడు అధీకారెందుకూ మరి
యొకడు దాసుండెందుకు
ఒకడు ఎక్కువయెందుకూ ఇం
కొకడు తక్కువ యెందుకు
అన్నా! కూలీ లేకము కావలెరా॥

NATIONAL ARCHIVES OF INDIA

ధనము ధాన్యము తరగనంతా
దేశమందున నుండెరా
తినుటకున్నప్పటికి దానికి
దూరమయి పోయామురా
ధనికులే యీ సంపదంతయు
అనుభవించుచు నుండిరి
తినుటకన్నము లేని మనకు
దానిలో హక్కుందిరా
అన్నా! కూలీలేకము కావలెరా॥

సమ్మెలోనే సొగసు యున్నది
సూటిగా యోచించరా
సమ్మె జేస్తే కూలియెక్కువ
చక్కగా మనకొచ్చురా
సమ్మెయే మనపాలుకాళ్లకు
సుత్తెదెబ్బగ తగులురా
సమ్మెయె కూలీల కెల్లను
చక్కని గురుమంత్రము;
అన్నా! కూలీలేకము కావలెరా॥

## నాలుగో రంగం

(కోటయ్యగారియిల్లు పెద్ద పెంకుటిల్లు. దొడ్లో గొడ్లసావిడి. నాలుగు అరకలు. నాలుగు జతల ఎడ్లున్నాయి. రెండు పాడావులు. రెండు గేదెలు. కమతగాడు వెంకటేశి (మాలవాడు)— కోటయ్యా ప్రవేశము )

కోటయ్యా: బత్తెకు మేతాశావురా!

వెంకటేశి: సిత్తం.

కోటయ్యా: దూడల్ని కూడా కట్టేశావా?

వెంకటేశి: కట్టేశానుండి. అన్నిటిని సర్ది మేతేశానుండి.

కోటయ్యా: సరే! బూతాగి ఇంటికిపోరా.

వెంకటేశి: ఒక మనివండి.

కోటయ్యా: ఏమిట్రా!

వెంకటేశి: పదిరోజుల్నాడే చెప్పుకొన్నాగదుండి. మీతో సెప్పింది ఇయ్యాళ ఇప్పించాల. అల్లుడొస్తాడండి.

కోటయ్యా: ఇస్తాలేపోరా తొత్తుకొడకా.

వెంకటేశి: అట్లాగాదండి. అల్లుడొచ్చి గొంతుకమీద కూకుంటాడు. ఆడిదిఆడి కిచ్చెయ్యకపోతే లచ్చిని ఒల్లనంటున్నాడండి.

కోటయ్యా: ఒల్లకపోతే వురెట్టుకోమను. ఇప్పుడు నీ కాగితాలు చూచి ఎవరు తేలుస్తారు. లెక్కలు గుమాస్తా

పంతులు లేడామె.

వెంకటేశి: అదిగాదుండీ. నేను గోచీపెట్టిననాటినుంచీ దొరగారిసేవ సేత్తుండా. ఎప్పుడైనా గిట్లడిగేనా. కమతంలో నాకేమొత్తుందో, ఏం మిగులుతుందో ఇప్పటికి పాతికిముఫ్పై ఏళ్ళైతుందిగందా నాకు ఏఁ లెక్క సెప్పారు దొరా. అన్నిటికీ మీరే వున్నారు. నమ్ముకున్నాను. దానికేంగానండి లచ్చి ఓలిసొమ్మి ప్పించాలండీ.

కోటయ్య: ఇయ్యొచ్చులేరా మాయ ముండాకొడుకా, మాయమాటలూ నువ్వూను. నీ సొమ్మంతా ఎగేత్తా నని భయమేత్తోందా ఏఁరా.

వెంకటేశి: అదికాదుబాబు. తిట్టకండి వూరికేను. సంగ తంతా యినండి. లచ్చిని దానిమొగుడు ముమ్మార రం పాడండి ఓలిసొమ్ము తెమ్మని. దాని ఓలిసొమ్ము ఇయ్య లేదని అత్తోరు మురికిమాటలు కూత్తుండారు. ఈ సారి యియ్యకపోతే ఒగ్గెల్తానన్నాడండి. లచ్చి అన్నంనీలూ వగ్గేసి ఏడుత్తున్నాదండి. ముట్టి డబ్బు యాభైరూపాయలు మీకెంతపాటి. ఆడి మొగాన పారేత్తే లచ్చికాపురం నిలిపినోరవుతారు.

కోటయ్య: యాభైరూపాయలేడవిరా? తప్పుడు

ముండాకొడకా.

వెంకటేశి: లచ్చిపెల్లికి మా యియ్యాలో రిచ్చినది నలబైరూపాయలు గదుండి. ఓలి ఓలిగా దెచ్చి మీ కిచ్చాం. గ్యాపకంలేదండీ. వడ్డీ ఇస్తానని మీరన్నారు గాదు బాబూ. సుందరంగారు లెక్కచూచి చెప్పా రండి ఇప్పటికి యాబై రూపాయలైందని.

కోటయ్య: ఇప్పుడేం తొందర్రా ఎర్రిముండాకొడక.

వెంకటేశి: వూరికే తిడతారెందుకండి. తొందరంటే తొందరగాదండీ మూడేళ్ళనుంచీ అడుగుతుంటే అదుగో ఇదిగో అని గడిపేత్తుండారు. లచ్చిని అత్తోరు కూత్తుండారు. మొగుడు వల్లనంటున్నాడు. లచ్చి గోడు సూడలేకుం డున్నానండి. బిడ్డలగలోళ్ళకు దొర లకు మీకు తెల్దూ.

కోటయ్య: అరే. ఎంకా! నీ కూతురు మా సక్కందిరా.

వెంకటేశి: ఏం సక్కంది బాబూ. ఏదో రేపు దాని మొగుడొత్తాడు. ఓలి సొమ్మిచ్చి పంపేత్తే దాని కా పరం అది చేసుకొంటుంది దొరా.

కోటయ్య: లచ్చిని రమ్మను సాయంత్రం ఇస్తా.

వెంకటేశి: లచ్చెందుకు బాబూ. యాబై రూపాయలూ యిచ్చేయండి.

కోటయ్య: లచ్చిని రమ్మన్నా పొద్దుగూకేళ.

వెంకటేశి: అదొస్తుకండి. అదట్టా రాదు.

కోటయ్య: రాణీవాసపు స్త్రీయా ఏంటిరా. రమ్మను ఇచ్చేస్తా.

వెంకటేశి: నా డబ్బిప్పించండి! ఆ మాట లెందుకు.

కోటయ్య: ఏంరా. ఇప్పుడు దాన్ని యింటికి పంపక పోతే.

వెంకటేశి: దాని మొగుడు దగ్గిరి కదెళ్ళోద్దండి. బతకొద్దండి బాబూ.

కోటయ్య: మొగుడి దగ్గిర కెళ్ళకపోతే మానేలె. నే పోషిస్తాలేరా. సాయంత్రం రమ్మను మాట్లాడుతా.

వెంకటేశి: నీసంగతి ఇదివరకే కనిపెడ్తున్నా. ఎందుకెందుకని సూత్తున్నా. తప్పుడుకూతలు కూత్తావ్.... నాసొమ్ము నాకు పారెయ్. ఏం మాటలయ్యా. గొప్పసామివి మాట్లాడాల్సిన మాటలేనా!

కోటయ్య: నీ డబ్బెవరి కిచ్చావురా?

వెంకటేశి: ఆకాడికొచ్చావ్. మూడేళ్ళనుంచీ గడుపు కొచ్చిం దిందుకేనా?

కోటయ్య: పోరా తప్పుడు ముండాకొడకా. పో! దిక్కున్నచోట చెప్పుకో.

వెంకటేశి: ఎందుకయ్యా తిడతావ్! యాభై రూపా యలు కాజేసి నాకూతురు కాపరం పాడుజేసి నా కడుపుకు చిచ్చెట్టావు.

కోటయ్య: నోరెత్తావంటె నిలువున చీలుస్తా. నీలుగు తావేం నిక్కు వెధవా. నీ దిక్కున్నచోట చెప్పుకోపో ఆకనిగ్గాడి పెళ్లాం రత్తికి ఒళ్లూపై తెలియటం లేదటే. వళ్లు కాపాడుకోమను. ఆ కనికిగాడి మాట లిని నీకూపుట్టెందిలే పోయేకాలబ్బుధి.

వెంకటేశి: ఇందులో కనకాయ సంగతేముందయ్యా. లచ్చికాపరం చెడగొట్టి పైగాః నానాతిట్లూ తిడతా వా? నా కమతండబ్బైనా లెక్కజూచిస్తావా?

కోటయ్య: మీ కందరికీ పొగరెక్కిందిలేరా. కమతం డబ్బు లెక్కజూడాలీ. దొంగ లంజాకొడకా! నోరు మూసుకుపో.

వెంకటేశి: ఎందుకయ్యా అలాతిడతావు. నోరులేని లచ్చిని చెరచాలని చూస్తావ్. దాచుకున్న సొమ్మ డిగితే తిడతావా? చాకిరీ చేయించుకుని సొమ్మడి గితే గెంటుతానంటావా? ఏం న్యాయమియ్యా.

కోటయ్య: పోతావాపోవా; లమ్డీకొడకా. అట్లాగే నుంచున్నావంటే తన్నులు తగుల్తాయ్.

వెంకటేశి: పాపం బద్దలుకాదంటలే. (అనుకుంటూ బయలు దేరును. కోటయ్య లోపలికిపోవును.)

వెంకటదాసు: (దీన వదనంతో కండ్లెర్రపడి వుంటాయి. నెమ్మదిగా)

పెళ్ళికి ఎప్పుడో అప్పునుకొంచెం
ఇస్త్రీనంటూ ఎప్పటికప్పుడె
శెట్టికిశెట్టూ వడ్డీకట్టి
నిప్పులు చెరిగే ఎర్రటిఎండలో
జోరునకురిసే ఈదురువానలో
కాళ్ళూ చేతులు కొంకరతిరిగి
వుందూ చలిలో—
రక్తపుబొట్టులు రాలేటట్టుల
శేతిరి పగలూ శెక్కలకష్టం
ఏళ్ళాకొద్దీ చేయించాడు!
కూతురుపెళ్ళికి వచ్చిన వోలీ
సొమ్ముకుసొమ్ము తీసికెళ్ళీ
దాచీ వుంచ్మని ఇచ్చీవుంటె
అల్లుడువచ్చీ అడగంగానె
సొమ్ముఇయ్యండ్దొరగారంటూ
మూడేళ్ళుంచీ అడిగినగానీ
ఇంతావరకూ ఇయ్యకపోయె
పైగా తిట్టులు ఎన్నోతిట్టి

కూతురు లచ్చిని పంపామంటు
సిగ్గులేకా ఎగ్గులేకా

..........................

ఏమని చెప్పుదునయ్యా యీ తో

* * *

గోచీ పెట్టిన నాటీనుంచీ
ఎండా వానా భేదంలేక
కష్టము సుఖమూ భేదంలేక
రెక్కలకష్టం చేసీనందుకు
నెత్తురు బొట్టులు రాల్చినందుకు
జాలీనంది సొమ్మూఇయ్యక
ఎంతా గట్టి గుండోగాని
ఎట్టి రాతీ గుండోగని
కూతలుకూస్తూ తంతానంటూ
పొమ్మనమన్నా డయ్యా నన్ను.
న్యాయంకెక్కడ కూడూ లేదూ
ధర్మంకెక్కడ తావూ లేదూ
పుట్టెడుకష్టం పైబడ్డప్పుడు
బాకీసొమ్మూ ఇచ్చినాకూ
లచ్చిదీపం నిల్పామంటే
నల్లారాతి గుండెతోడ
"వల్లకాదు వీలులేదు"
అంటూ తరిమిన వాడీ తలకాయ్
నరికితేమాత్రం తప్పేమి?

## అయిదో రంగం

(శివాలయం ఆవరణంలో కోనేటివొడ్డున బ్రాహ్మలూ, సనాతన ధర్మపరులూ వీరయ్యా, కోటయ్యా, సుబ్బారావు, మొదలయిన కమ్మ వారూ, కోమటిగురవయ్యా, సాహెబు వుంటారు అందులో పూర్ణ య్యశాస్త్రీకూడా వుండును.)

ఒక బ్రాహ్మడు: భవిష్యత్ పురాణంలో కలియుగంలో వర్ణసంకరం జరుగుతుందని చెప్పబడేవుంది. మనం పట్టుకుంటే మాత్రం ఆగుతుందీ!

పూర్ణయ్య: ఇంతకూ మాలకూడు తినాలిసిన రాత మన మొఖాన రాసుంది. మహాత్ముడని పేరుపెట్టుకొని నానాగడ్డీ తినిపిస్తున్నాడు మనచేత.

అమరయ్య: ఏమో; వూళ్ళో పెద్దకామందులూ, సావు కార్లూ వున్నారన్న మాటేకాని ఒక్కరికీ నడుం లేదను.

వీరయ్య: ఏం జేస్తామయ్యా మితిమీరిపోతుంటే. కోట య్యగారి కమతగాడి సంగతి విన్నావా? బఱ్ఱెను కట్టె య్యరా అంటే తిరగబడి నీ బఱ్ఱెను కట్టేసిందాకా నాకేం అని మాటకుమాటని కోటయ్యను నానా మాటలూఅని పోయాట్ట. సుతిమించి రాగాన పడిం దీళ్ళ సంగతి.

కోటయ్య: నీకమతగాడి సంగతి చెప్పవేం. ఈరయ్య చేతిలో కాగితం గాలికి కొట్టుకు పోయింది. ఒరే ఎంకా! ఆ కాగితం తేరా అన్నాట్ట. ఆడు కాగితాన్ని తెచ్చి ఈరయ్య చేతికి అందియ్య బోయాట్ట. తాకాలని కాబోలు మీద కెళ్ళటం తొత్తుకొడుకు!

గురవయ్య: కళ్లు నెత్తికెక్కుతున్నాయి. సూరీ, నిన్న పచ్చగడ్డి పట్టొచ్చింది. దాని తస్సాగొయ్యా ఎర్రి చీరా, తెల్లరవికా, కడిగి బొట్టెట్టుకున్న ముఖం, దువ్వకొని పూలెట్టుకున్న సిగా చూస్తే కళ్లు బమలుగమ్మినై అంటేనమ్ము. ఎంతగాయకం ఎంతగాయకం మాలోళ్లకు.

పూర్ణయ్య: మనవ్వాళ్ళోనేగాక. లోకంఅంతా మారి పోయింది. కాపారం మునసబు దస్తు పంపాడు నాకు. ఎట్టివాడ్ని దూరంగా వుండ్రాఅంటే ఏటండీ దాపు కొస్తేనే మీ బాంబలు తరిమేత్తారేంటండీ సాయబుల్లోనో, కిరస్తానుల్లోనో కలిత్తే పనికొత్తాం మళ్లీని అన్నాడు. మరిచూడు ఎంత తెలివిగా మాట్లాడాడో వాడు.

సుబ్బారావు: నిజమేగా మరి మనకు విధేయత చూపుతూ మనల్ని భక్తితో చూస్తూ మనదేవుళ్ళను ఆరా

ధించినన్నాళ్లు వాళ్ళను మనం పోగా వెధవ అని తిడతాము. అన్యమతస్తులై మన మతాన్ని తిడుతూ ఏ గులామ్‌సాహెబుగానో ఏ సత్తయ్యేలుగానో వస్తే జీ అనీ, మిస్టర్ అనీ గౌరవిస్తాం. వున్నమాటేగా అది. నెత్తిమీద మొట్టే వాళ్ళను చూస్తే గౌరవం, కాళ్ళ పడితే తన్నడం.

బ్రాహ్మడు: మన కర్మంయేమిటి? రేపు శివరాత్రికి ఆ మాలగూడెంలో వాళ్ళంతా ఆలయప్రవేశం చేస్తారట. నణ్ణంపెట్టి వూరుకోవటం ఏనా? ఏమైనా చేద్దామా?

వీరయ్య: ఏడ్నారులే, గుళ్ళోకి రావటమే. ఎన్ని గుండెలతో.

కోటయ్య: కోటయ్యబతికుండగానే! చితగ్గొట్టనూ.

సాహెబ్: మొన్న బావి రత్తి తాకిందనీ హైగ్రీపడ్డార్. ఏం చేశార్.

కోటయ్య: కొందర పడతావే చూస్తుండు.

సాహెబ్: నాకీ వ్రెక్టీ చెబుతా మీకీ మాట విన్కోండి. మాలవోళ్ళూ గుడిమే వస్తే రాసేండి. తుర్కా మర్కా, యానాదీ, చాకలీ, మంగలీ వస్తే తకావ్వ లేదూ. మాలా ఒస్తే తకావ్వాలయిందీ. మా మతంలో

తక్వా హెక్వానై. సాబ్బీలోగ్ భాయీ హై.

సుబ్బారావు: బలేమాటన్నావు సాహేబూ. బంగారము లాంటి మాటన్నావు.

పూర్ణయ్య: నీ వూరుకో. నీకేం తెలుసు. ఆలయంలోకి వాళ్లురాకూడదనీ, వస్తే దేవుడిసాన్నిధ్యం పోతుందనీ ఆగమశాస్త్రాల్లో వుంది. నీకావిషయం తెలియదులే.

నాంచారయ్య: అదీసంగతి. ఆ సంగతి తెలిస్తేగా, కాస్త మతం అంటే ఏమిటో ఆచారం అంటే ఏమిటో తెలియాలి. ఈ కాలపు కుర్రాళ్ళకు బొత్తిగా పోయింది మతి. దేవుడనీ దయ్యమనీ వుండేవి మా చిన్నతనం లోకూడా.

సాహేబ్: నాంచారయ్యకూ అబ్బ! బడా భక్తి, నాకీ తెలుస.

సుబ్బారావు: (నాంచారయ్యను చూచి) నీవా భక్తి విషయం నాకు బోధించేది. నీ విషయం తెలియని వాళ్ళకు చెప్పు.

పూర్ణయ్య: అబ్బాయీ! సుబ్బారావు నీకెందుకు నువ్వూరుకో. దానికదే దీనికిదే.

గురవయ్య: కాదుమరి! ఆ యవారం ఆ యవ్వారమే. ఈయవారం ఈ యవ్వారమే. దేనికదే.

సుబ్బారావు: ఇంతకూ వాళ్ళొస్తే ఏమండీ?

పూర్ణయ్య: దేవుడు మైలబడి మహత్తు అంతాపోతుంది.

సుబ్బారావు: ఇంతవరకూ వుందా? పందుల్ని తినే ఎరికలవాళ్లూ, యానాదులూ, సాహేబులూ, వస్తే వున్నమహాత్యం ఇప్పుడుపోతుందీ, అబద్ధపుసాక్ష్యాలు చెప్పేవాళ్ళూ, దొంగతనాలు చేసే వాళ్ళూ, అమాయకుల చేత దొంగనోట్లు వ్రాయించుకునేవాళ్ళూ, నీచులూ, నరహంతకులూ, పరమ దుర్మార్గులూ, నికృష్టపాపులూ ఎందరో వస్తున్నారే గుళ్ళోకి. వాళ్ళంతా వస్తే పోని మహత్తు మాలలొస్తే పోతుందీ? ఏం మాటలండీ యివి.

సాహేబ్: సుబ్బారావ్ మారాజ్, మాలవాళ్కి గుడిమే రావ్‌టం నాకూ భీ హిష్టంలేదు.

సుబ్బారావు: ఏం నీవుకూడా సనాతన ధర్మిష్ఠివైనావా?

సాహేబ్: అదీకాద్. మొన్నగూడెం హెళ్ళీ చూశాన్. బహుత్ అచ్ఛాహై. రత్తివాళ్కి కన్నయ్యావాళ్కి బడాభక్తివుంది. గుడికీ వస్తే అదికాస్తా పోతుందని నాకీ భయం. గుడీమే ఏముంది. చూస్తే తెలుస్తుంది. అమ్మోర్రి ఎన్నాకాల గూట్లో బీడీముక్కల్, రాతి దేముడు ఎన్నాకాలా గూట్లో కొబ్బరిముక్కల్, ఇక్కడ

దేముడూ లేడు గీముడూ లేడు మారాజ్. పగలు నాంచారయ్యా, రాత్రి భోగంముండా వుంది.

సుబ్బారావు: వజ్రాల్లాంటి ముక్క లన్నావోయ్ సాహెబు.

నాంచారయ్య: కోటయ్యగారూ చూస్తారే. వాడ్ని నెట్టెయ్యక. తురకవెధవ. ఏం మాటలవి. కడుపులో నీళ్ళు పడ్డాయేమో.

వీరయ్య: సాహెబు మాటలకేం లెద్దురూ? వూరుకోండి.

సుబ్బారావు: సాహెబు మాటలు అందరూ వినాల్సిందే.

నాంచారయ్య: ఏమిటండీ. సుబ్బారావు మాట విన్నారా?

కోటయ్య: ఓరేయ్ నీకెందుకూరుకో. అధిక ప్రసంగం జేయకు.

పూర్ణయ్య: రేపటి సంగతాలోచించు.

కోటయ్య: ఆలోచించేదేముంది. గుళ్ళోకి అంటరాని వాడెవడైనా అడుగుపెట్టాడా హతమారేడే.

సుబ్బారావు: శాస్త్రం ఒప్పుతుందండీ. అట్లా ఒకడ్ని బలవంతంగా చంపడానికి.

పూర్ణయ్య: దుష్టసంహారం చెయ్యొద్దూ?

సుబ్బారావు: ఆపని దేవుడే చేసుగోలేడూ? మీరు

చెయ్యకపోతే.

పూర్ణయ్య: వాళ్ళు లోపలికి రావటం ఎందుకూ. బైట నుంచి ఆలయపు శిఖరాలకు నమస్కరిస్తే వాళ్ళకు మోక్షం వస్తుందని ఆగమశాస్త్రాల్లో వుంది.

సుబ్బారావు: అయితే మనమంతా ఆ పని చేసి దేవాలయాలను వాళ్ళకు వదిలేస్తే నే.

కోటయ్య: వూరికే వెధవ వాగుడు వాగకు. శాస్త్ర ప్రకారం వాళ్లు రాకూడదు. అయి రాసిన ఋషులు కంటే నువ్వు గొప్పోడువా?

సుబ్బారావు: ఏం వాదనండీ అది. ఎవళ్ళో వ్రాశారని సరిగ్గా అర్థం చేసుకోక పిచ్చి సిద్ధాంతాలు పెట్టి వాటికి దాస్యం చేస్తున్నారు. ఏదో పూజారులు వాళ్లూ చెప్పినవి నమ్మి వాళ్ళ చేతిలో కీలుబొమ్మల్లా ఆడుతున్నారు. దేవుడు అందరికీ సమానంగాదూ? బ్రాహ్మల్ని గర్భగుడిలోకిరమ్మనీ, మనల్ని ద్వారం దగ్గరుండమనీ, మాలాళ్లని బజారులోనుంచి చూచి పొమ్మనీ, ఎక్కడుందో ఆ శాస్త్రాలు చదివినవాళ్లనీ, పురాణాలు చెప్పేవారినీ, చూపమనండి.

కోటయ్య: అయితే నువ్వేమంటావురా? ఒక్కమాటలో చెప్పు. నాకిదంతా తెలియదు.

సుబ్బారావు: వాళ్లనుకూడ అన్నికులాల్తోపాటుగుళ్ళోకి రానిమ్మొచ్చనీ, శాస్త్రం ఒప్పుతుందనీ.

కోటయ్య: ఏం మాటలురా! మళ్లీ సదువుకున్నవాడివి. ఈ మాటలు ఆళ్లు యింటే ఇంకా ఏమన్నా వుందట్రా. మన కొంపలకు నిప్పెట్టరూ? వూరికే నెత్తెక్కుతున్నారు. ఇన్నావుగా మా కమతగాడి సంగతి.

వీరయ్య: ఆళ్లు గుళ్ళోకి ఎప్పుడన్నా వచ్చారూ. వాళ్లబ్బనాడొచ్చారా, వాళ్ల తాతనాడొచ్చారా?

గురవయ్య: ఇయ్యాల గుళ్ళోకి వస్తే రేపు మనయింట్లోకి వస్తామంటారు. ఇంట్లో భోజనం కూడా పెట్టమంటారు. మీ పిల్లల్ని మాకిచ్చి పెళ్లిచెయ్యమంటారు. ముందాలోచనుండాల. అందుకనే కాస్త ముసలోళ్ల మాట యినమన్నాను.

సుబ్బారావు: ఎరికలు, ఏనాదులు, చాకలులు వాళ్ళూ మనఇళ్లలోకి వస్తున్నారు గదా! మరి వాళ్లు అట్లా అనడం లేదేం?

కోటయ్య: పూర్వాచారం పోగొట్టుకోమంటావంట్రా. బస్తీ కెళ్లి సదువుకు నేటప్పటికి ఇంతోడివయ్యావా నా ప్రాణం వుండగా సాగదనుకో.

వీరయ్య: నా గొంతులో ప్రాణముండగా జరగదనుకో.

గురవయ్య: ఎట్లాగైనా కోటయ్యగారిది ఈరుల రక్తం.

సాహెబ్: కోటయ్యాకేంగాని ఈరయ్యాకీ అన్నాడంటే హెన్క్క తిరిగేదిలేదు. అట్లా జరగాల్సిందే. యుద్ధం— యుద్ధం. నాంచారయ్యా! ఏదీ ఒక్క బీడీ ఇయ్యి. బీడీ నైతో కుశీ నై.

(అని బీడీ వెల్గించి ఒక్కొక్క గుక్క తాగుతో)

హెచ్చు తగ్గులుగల
చచ్చుసంఘం మీది
ఎబ్బెబ్బె ఎబ్బెబ్బె
హేమీ మతం మీది.

బాంబ డెక్వొయని
మాల తక్వొయని
హెచ్చు తగ్గులుగల
చచ్చు సంఘం మీది
ఎబ్బెబ్బె ఎబ్బెబ్బె
హేమీ మతంమీది.

కులం తక్వొయని వాళ్ళని
కుక్కల మలె సూస్తార్

హెచ్చు తగ్గులుగల
చచ్చు సంఘంమీది
ఎబ్బెబ్బె ఎబ్బెబ్బె
ఛీ మీ సంఘంమీది.

మనిషికీ మనిషికీ
మధ్య అడ్డం మతం
హెచ్చుతగ్గులుగల
చచ్చుసంఘంమీది
ఎబ్బెబ్బె ఎబ్బెబ్బె
ఛీమీ సంఘుమీది.

# మూడో అంకం

## ఒకటో రంగం

(రత్తీ, లచ్చీ గడ్డిమోపులు నెత్తిన పెట్టుకుని ఇండ్లకుపోతున్నారు. రత్తి 25 ఏండ్ల పడుచు, నల్లరూపు, కండబిగువున అందమైన మనిషి. లచ్చికి 18 ఏళ్ళుంటాయి. చామనచాయలో మెరుగురంగు. గజ్జల గుర్రంలాగ నడుస్తుంది. పాలపొంగులలాటి యవ్వనం. గడ్డిమోపు నెత్తి పెట్టుకొని లచ్చి నడుస్తుంటే వనలక్ష్మిలాగుంది. ఇద్దరూ వూదారంగు చీరలు కట్టేరు.)

రత్తి: లచ్చీ! నీ ఓలిసొమ్ము కోటయ్య యిచ్చాడంటే.

లచ్చి: ఆడిజిమ్మడీయ. ఆడికేంపుట్టిందో మా యయ్య కోటయ్యను ఓలిసొమ్మడిగితే నీ ముల్లెంతా ఎగేత్తా ననుకున్నావా. ఇత్తాలేరా. ఇయ్యాలె తెంపుకు పోతావా? అని ఎగిరిపడ్డాట్ట.

రత్తి: మురిక్కూతలు కూశేడంటే.

లచ్చి: ఏందో. ఆడిజిమ్మడ. ఆడికి నావంటివోళ్ళు లేరు కామోసు. ముప్పైఏళ్ళనుంచీ ఆళ్ళింట్లో మా యయ్య కమతం చేస్తున్నాడు. నా పెళ్ళికి నాలుగొరాలు

ఇచ్చాడట. మళ్ళీ రాగిడబ్బ మా యయ్య చేతిలో పెట్టలేదే. ఎన్ని మాట్లడిగినా ఇదిగో అదిగో అని గడుపుతాట్ట. నిన్న అడిగితే అసలు ఇయ్యను పొమ్మని తిట్టాట్ట.

రత్తి: మీ యయ్య కమతాని కెడుతున్నాడా?

లచ్చి: లేదుగా. పొద్దున మామూలుగా దూడలకాడి కెడితే కోటయ్య "గాడిదకొడకా! నీ కూతురు కంత రాణివాసమా? మాయింటికి రమ్మంటే రాదూ?" అని అమ్మనాలుబూతులు తిడితే, అదేంటయ్యా గట్ట తిడతావని అంటే "హత్తేరి తిరగబడతావా" అని కొట్టబోయాట్ట ముసలాణ్ణి. వాడి మొదలార (కన్నీళ్ళతో) దేముడు ఆడినెప్పుడు కొడుతాడో, ఆడ్నెప్పుడు మాడుత్తాడో.

రత్తి: ఇదంతా ఓరితోనూ చెప్పలేదేమసే. మావోడితో చెప్పకపోయావా?

లచ్చి: ఓరితో చెప్పితే ఓరేంచేత్తారు రత్తి! ఎవరితోనన్నాగిన జెప్పి నన్నల్లరి పెట్టావా, నీ బుర్రెగురుతుందన్నాట్ట. అందుకుని మా యయ్య వూరుకున్నాడు.

రత్తి: కమతం పోయిందామె. కూలి చేసుకుందుకు మీ

యమ్మ పోయింది. ఆడేమో ముసలాడయ్యాడు. నీ వత్తారింటి కెల్లితే ఎట్టాగే?

లచ్చి: ఏంజేసేదక్కా. (ఏడుస్తూ) ఓలిసామ్ము, కమతం జీతం ఎగ్గొట్టాడని కుమిలికుమిలి సత్తండాడు. అన్నం ఎంగిలి పట్టంలేదే.

రత్తి: ఫరవాలేదు. ఏడవోకు. మా వోడ్ని పంపి ధైర్యాం చెప్పిత్తాలే. మీాయయ్య కొచ్చిన భయంలేదులే.

లచ్చి: కడుపులో చిచ్చుగావుందే రత్తక్కా. మావోడు ఓలిసామ్ము తెత్తేగాని ఒల్లనంటున్నాడు. ఓలిసామ్మేమో ఆడి ఎదానెట్టుకున్నాడు. మరెట్టా నేబతకటం.

రత్తి: నేనో సంగతి సెపుతాయిను. సుందరంగారు లేరు, ఆరితో సెపితే అన్నీ సద్దుకుంటయ్. ఆయన దేముడంటోడు. మనోళ్ళకు చానాసాయం చేత్తుండే. మొన్న మంగామకు జబ్బుగావుంటే మందూ, గంజికి డబ్బూ కూడా పంపిండే. ఆయన నీ మొగుడి కేదో సెప్పి సాయంచేత్తాడు లేవే.

లచ్చి: మా వోడు ఆళ్లూ, ఈళ్ళూ చెపితే యింటాడంటే మా సెడ్డోడు. నా కాపరం కచ్చికలయిందే. మా యయ్య ఇంకేమి బతుకుతాడే.

రత్తి: మనోళ్ళందరితో చెప్పి వుపాయం చూద్దాంలేవే.

చెల్లీ! వూరుకో, సందసీకటైందేయ్ ఏగిరం నడు. భయంలేదుగాని కొంచెం చూచి నడు. ఈ తోపు నిండా గుంటలే పడతావుసుమా!

లచ్చి: అదేందె అక్కా. చెట్టుచాటున మనిసో ఏందో కదులుతుందనే.

రత్తి: ఏ గొడ్డో గోదో లేవే. గబగబ నడు.

(చింతచెట్టునుంచి కోటయ్య, ఈరయ్య హటాత్తుగా వచ్చి రత్తినీ, లచ్చిని అడ్డగిస్తారు)

రత్తి: ఓరయ్యా! మాటాడవేమియ్యా.

కోటయ్య: చూస్తావేం ఈరయ్యా! దాన్ని రెండుతన్ను. నే నీ లచ్చి పొగరణుస్తా. లచ్చీ ఎందుకట్టా బణికి పోతావ్. నేనే కోటయ్యను.........

మోపక్కడ పారేసి ఎక్కడికి పోవాలని. ఆగు.

లచ్చి: రత్తక్కయ్యో! ఈడుచూడు, రెక్కట్టుకు గుంజుతున్నాడేయ్.........

వీరయ్య: కోటయ్యా! వదులు. దాన్నొదిలిరా. పారిపోదాం.

కోటయ్య: ఏఁ ఇంకా... అప్పుడే ఎవరొత్తున్నారు.

వీరయ్య: రా. చెపుతా రా.

(ఇద్దరూ పోతారు.)

రత్తి: ఏడీ తొత్తుకొడుకు. నాపై కొచ్చినోడ్ని కొడవలితో కొట్టేసరికి పరుగుతీశాడు. దొంగనాకొడుకు. ఈడు ఇక్కడ లేకపోయెను. కొడవలితో నరికేదాన్ని.

లచ్చి: దెబ్బతిన్నాడొచ్చి ఈడ్ని లాక్కెళ్ళాడు. నీవు రావటం చూసేగామాలే పారిపోయాడు. నాకు తోచలే దసె, కొడవలి చేతిలో వుండికూడా. అరరె! లంజ కొడుకు. రక్తం చూసేదాన్ని.

రత్తి: అప్పుడే అయిందీ, ఎంతరక్తం చూడందే. ఆడోళ్ళను ఒంటరిగా తాకుతాడు గాడిదకొడుకు! ఆడిజిమ్మతీయ. ఎడదాం రాయే. వూళ్ళో కెళ్ళి చెబుదాం మనోళ్ళతో.

## రెండో రంగం

(వీరయ్య పెంకుటింటి వసారా. అరుగుమీద మంచమ్మైన వీరయ్య పడుకునుంటాడు. కోటయ్యా, సుబ్బారావు, గురవయ్యా, సాహేబు, సుబ్రహ్మణ్యశర్మ, ఇంకా కొందరూ కూర్చునుంటారు. వెన్నెల రాత్రి)

శర్మ: ఏదో ప్రళయానికే వచ్చింది. వినాశకాలే విపరీత బుద్ధి, అన్నారు.

గురవయ్య: ఏం సిత్రంగావుంది. రత్తిముండకేం పొగ రెక్కింది.

సాహేబ్: దాన్కి హంతకోపం వూర్కె వచ్చిందంటే నాకీ నమ్మకంలేదు భాయీ.

కోటయ్య: నిజం సాయబూ. చింతలతోపులోకి చెరో గడ్డిమోపూ తెచ్చుకుందామనెళ్ళాం. మసకమసగ్గా చీకటడ్డది. రత్తీ లచ్చీ వత్తున్నారు. ఈరయ్య వూరి కేనే "రత్తీ రత్తీ మాంగమ్మగోర్ని ముండాంటే ముండ న్నావంట, నీకేం పొయ్యేకాలమే" అని మందలిస్తే నా వూసు నీకెందుకురా లంజకొడకా అని చేతిలో వున్న కొడవలి యిసిరింది. యింతపనీ జరిగింది. చూసుకో! ఎంతపొగరో లంజకి

గురవయ్య: నీవేడున్నావు?

కోటయ్య: నేను గడ్డి మోపు కడుతున్నా. ఈరయ్య కేకిని లగెత్తు కెళ్లేసరికి లంజెలిద్దరూ దూసుకున్నారు.

సాహేబ్: ఆడ్వాడు కొట్టాటం. సెవి తెగటం వహ్వా! మీకీ దేమ్డూ రామ్డూ ఏదో హోడ్ మనిసీకీ సెనికో స్త్రాడ్ లేదూ. హబ్బా రత్తీకీ ముసల్మాన్‌కీ ఒరఫ్ హుండీ.

కోటయ్య: రత్తిని నరికెయ్యలేక కాదు. ఆడముండమీద కత్తి గట్టడం ఎంమకని చూస్తుంటే మరి యెంతమీరి పోతుందో సూడు.

వీరయ్య: (మూలుగుతూ) నేను దాన్ని నరికి వుప్పుపాతర్లో ఎయ్యకపోయానూ. తరవాత మీరంతా చూశావా ఈరయ్య కోటయ్యలు ఎంతదుర్మార్గం చేశారు. ఈళ్ళకేంపొయ్యేకాలం అంటారని దిగమింగి వూరుకొన్నా. ఇక మీ యిష్టం. మనమంతా ఒక్క మాటమీద వుండాలి.

శర్మ: సుబ్బారావు! ఏమంటావ్ మీరు నిమ్నజాత్యుద్ధరణ, నీచజాతిసేవ అంటారే చూడు వూరుకుంటే ఆ శక్తి మనందర్నీ మ్రింగేస్తుంది.

వీరయ్య: సుబ్బారావు వూఁ అంటే ఈ రాత్రికి రాత్రి

మాలగూడెం మన్ను జెయ్యను? రత్తినీ లచ్చినీ అడ్డం
గా నరికేస్తా.

సాహెబ్: లచ్చి ఏంచేసింది కోటయ్యా?

కోటయ్య: లచ్చికి నిలువెల్లా విషం. దాన్ని మాడు పగలగొట్టినా పాపంలేదు. పారిపోయి లంజె దూరా న్నుంచి పకపకా నవ్వుతోంది.

(సుందరం ప్రవేశిస్తాడు)

సుందరం: లచ్చిని మీరేదో అని రెక్కపట్టుకు గుంజలా?

కోటయ్య: శివశివ! మాలముండను ముట్టుకున్నాననే నీవనటం.

సుందరం: నలుగురిలో కబుర్లకు మాలదేగాని, ఒంటరిగా వున్నప్పుడు మీకు మాలదిలాగ కనబడుతుందీ.

సాహెబ్: మాలదీ అయితేనేం. లచ్చికి గజ్జల్కి ఘోడా. దాని హందంసందం చూస్తే నాకీ భి తెల్వి పోతుంది.

కోటయ్య: ఆడముండ లేముంది. నిముషంలోకి కల్పిస్తారు. ఇన్నవాళ్లు నమ్ముతారు. తొత్తుముండ దాన్ని నేను ముట్టుకున్నాను?

సుందరం: అవును. బీదముండలు నిజంచెప్పినా కల్పితమే. మీరు ఏదిచెప్పినా నిజమే. గడ్డితట్టలు తెచ్చుకునే వాళ్ళను అడ్డగించి దుర్మార్గంచేసి పైగా వాళ్ళు

ఏదో చేశారని చాటుతున్నారు. భాగ్యవంతులు కాబట్టి చెల్తుంది.

కోటయ్య: చూశావా వీరయ్యా! దొంగలంజాముండలు ఎన్ని కల్పించారో.

వీరయ్య: మనదే తప్పులేవోయ్. బావి ముట్టుకున్ననాడే ఆ భడవముండకు బుద్ధిసెపితే యిందాకా వచ్చేదీ? సుబ్బారావు ఎందుకెందు కంటుంటే, పోనీ వాళ్ళకే బుద్ధొస్తుందని వూరుకుంటే ఈకాడికి కొచ్చింది. ఎన్ని తప్పులు చేసినా ప్లీడరుగారు వాళ్ళ నెనకేసు కొస్తుండాడు.

కోటయ్య: ఈళ్ళకోసమని వురెట్టు కుంటామా? ఏం సుబ్బారావు మాట్లాడవేం.

సుబ్బారావు: ఏం మాట్లాడేది. నిజం దేవుడికి తెలి యాలి. ఎందు కొచ్చిందోలే యిదంతా.

వీరయ్య: రత్తిని హతమార్చకపోతే నేను కమ్మారికి పుట్టలా.

కోటయ్య: లచ్చిని చీల్చి పేగులు మెడలో వేసుకోక పోతే నాపేరు కోటయ్యకాదు.

సుందరం: అవును. కలవాళ్లేదైనా చేయగలరు.

శర్మ: సుబ్బారావు! చూశావా? మీ గాంధీబోధలు ఏ

స్థితిని తెచ్చారో. నేను మొదటినుంచీ మొత్తుకుంటూనేవున్నా, వాళ్ళను చెప్పకింత తేలులాగ వుంచాలని.

సాహెబ్: అరే అల్లా! చూశావా నాంచారయ్యా, ఈ దెబ్బతో మాలోళ్ళు మట్టీ హావుతార్.

నాంచారయ్య: మనోళ్లకు రక్తంలో ఏడి లేదు లేవోయ్.

సాహేబ్: సూత్తుందు నాంచారయ్యా. నాకీ చెప్తాన్. ఒక్టీ హినోక్. నాకీమాటనిజం. సూత్తావుగా నాకీ. మాలపల్లీ మట్టీహానోక్. ఈరయ్య కోటయ్యకూ గోరీ హానోక్. నోరు హెండిపోయింది! ఏడీ బీడీ ముక్క.

## మూడో రంగం

(కన్నమదాసూ, రత్తీ వాళ్ళ యింట్లో వుంటారు.)

కన్నమదాసు: రత్తీ! అయితే నిన్నసందేలే ఇది జరుగుతా?

రత్తి: వూఁ నరికేద్దును చిక్కుంటే. పాపం లచ్చి కూడూ నీళ్ళూ ముట్టకుండుందిరా? దానిమీద కోటయ్య చెయ్యేసి ఎధవ, ఎధవ చేష్టలు చేసిండట.

కన్నమదాసు: యిక మన నోట్లో మన్నేనసే. దేముడే వుంటే ఇంత అన్యాయం చూస్తా వూరుకుంటాడంటావా?

రత్తి: ఏమన్యాయం ఏమన్యాయం సుందరంగారు ఏంజెప్పారు. గ్యాపకంలేదంట్రా. దేముడేనిజంగా వుంటే ఇట్టా అన్యాయం జరుగుతుందాని. ఒక్కటే సెపుతా ఇనారి. దేముడెక్కడున్నాడు, గుళ్ళోనా? ఆ గుళ్ళోకి మన్ని రానీయరు. అంటే దేముడికే మనం రావటం ఇష్టంలేదన్నమాట! ఇష్టముంటే ఆళ్ళ మాడు బద్దలు గొట్టరాదు?

కన్నమదాసు: అవునే రత్తీ! బలేమాటన్నావు. ఆయన గొప్పోరిచేతుల్లో కీలుబొమ్మ అయినాడన్న మాట.

గొప్పోరు దేముడ్ని ఆళ్ళ బంగారు సొమ్ముల్లో కట్టేసి ఖైదీచేసినుర్రి. మనకెందుకనే! ఆ దేముడు.

రత్తి: దేముడేమిరా! దేముడేడుండాడు? ఒక ఏల వుంటే అన్యాయం సూత్తూ కూకుండేవాడు మన కెందుకురా?

కన్నమదాసు: ఒకటిగాదాయె. రెండుగాదాయె. అన్నీ అన్యాయాలేగందా.

రత్తి: అదేమంటే చేసుకున్న కర్మ అంటారు. ఏనాడో పాపంజేశావంటారు. ఆళ్ళ పాపం ఆళ్ళ గొడుతుందని శీరంగనీతులు సెపుతారు.

కన్నమదాసు: ఏమిటి పాపం బద్దలయ్యేది. నాతలకాయ పగలాలి. ఒకపక్క బుర్ర పగలగొడతాంటే, పాపం బద్దలౌతుందీ. బలే వేదాంతం. మన ఎంకటేసుకు డబ్బు ఎగబెట్టిండ్రు. కమతం డబ్బులూ కాజేశారు. ఆడోళ్ళమీద చెయ్యేసి మానం తీసేత్తున్నారు. ఇంకేం జెయ్యాలి. ఎన్ని చెయ్యాలో అన్నీ సేస్తానే వుండారు. ఆళ్ళ దెబ్బకెదురులేదు. పాపమంట, పుణ్యమంట! ఏడున్నాడు దేముడు? ఏంటి ఆళ్ళది పీకేది? ఒక పక్కన కడుపుకాలి రెండోపక్క ఆళ్ళ దెబ్బ తగిలి చావాల్సిందే గాని, ఆళ్ళెంట్రుక కదిలించలేదు.

దేముఁపు పేరు సెపితే వళ్ళు మండుకొత్తోందే రత్తీ.

రత్తి: నాకూ అంతేరా. దేముడూ లేడు, గీముడూ లేడు. బాంబలు దేముడని ఒకటి పుట్టించి పాపం చేస్తే ఏంటో చేత్తాడని చెప్పి ఆళ్లు చేసేయన్నీ చేత్తావుంటారు. మనకా పిచ్చెక్కించి అటు దేముడిలోనూ ఇటు ఈళ్లూ బెదిరిస్తున్నారు.

కన్నమదాసు: నిజమేనసే. పాపం పాపం అని ఎంత మోసం చేత్తుండారో చూడసే. రెక్కలిరిగేటట్టు పనిచేయించుకుని కూలిఇయ్యరు. అడిగితే తిట్టులూ తన్నులూ.

రత్తి: అవున్రా. దేముడు లేడు. సుందరంగారు సెప్పిందే నిజం. ఇంకెందుకురా. మెల్లో ఆ దండలు. తెంపెయ్యి రుద్రాచ్చలూ అయ్యా.

కన్నమదాసు: లేడు లేనేలేడు దేముడు. ఎన్ని కష్టాలు పెడుతున్నా మరుక్కతోస్తున్న ఆ దేముడి పూసలు నాకెందుకు. (కోపంగా తెంచి దూరంగా పారేసి) రత్తీ! ఏదీ సుందరంగారు సెప్పినపాట పాడుకుంటా మనోళ్ళదగ్గిర కెళదాం రావే.

ఇద్దరు: లోకాలెల్ల సృజించియు దయతో
సాకడు వా డొక దేవుండుంటే

సౌఖ్యము లెల్లను కొందరకూ, అగ
చాళ్లే కొందరి కమరుప నేలా?
నానాభంగుల నిరంతరంబును
దీనుల బ్రోచెడు దేవుం డుంటే
మానవపశువుల భంగి ధనాఢ్యులు
దీనుల దోచుక సుఖపడు టేలా?
అనవరతంబును దిక్కులేని ప్రజ
గనుగొని బ్రోచే దేవుం డుంటే
తినను కట్టుకొన లేక కోట్ల ప్రజ
దిన దినమును పడి చావగ నేలా?
ఆపన్న శరణ్యుడై యార్తుల
కాపద దీర్చే దేవుం డుంటే
పాపము పుణ్యములేని ధనాఢ్యుల
పరజన పీడల సాగుటలేలా?
దానము ధర్మము లేనివారిపై
దాడి వెడలగల దేవుండుంటే
మానవుడొక మానవుడు అన్నమని
మాడి చచ్చినా భయపడ దేలా?
ధర్మాధర్మ విచక్షణ జేయుచు
ధర్మబద్ధుడౌ దేవుండుంటే
ధర్మముగా చెమటోడ్చి బ్రతుకు ప్రజ
దారిద్ర్యంబున మ్రగ్గగ నేలా?
అనుచిత వర్తనులను దండింపగ
ఘనుడనగాబడు దేవుండుంటే

మనుజుడు సోదర మనుజుడి గొంతుక
ధనమునకై తెగగోయుటలేలా?
ఏయేకడ నెపుడేమి జరుగునది
ఎరుగన్ గలిగిన దేవుండుంటే
మాయ అర్చకులు "దేవుడి పేరును
మానోర"ని ప్రజ దోయుటలేలా?
ఆది అంత రహితుండై జగముల
కన్నిటికిని ఒక దేవుండుంటే
మా దేవుండని మీ దేవుండని
మనుజులు పోరుట మానడదేలా?
ఎల్లజగముల కేకైశ్వరుడై
వెలిగెడి దేవుం డొకరుండుంటే
చిల్లర దేవుళ్ళీ లోకమ్మును
చీకాకొనరుప మానడదేలా?
అణువు మొదలుగా చరాచరంబుల
ఆత్మలన్నిటను దేవుండుంటే
మనుజుడు తనకై ప్రకృతి సర్వమును
మారణజేయుట మానడదేలా?
సకలజీవులూ సుఖపడునట్లుగ
సంరక్షించెడు దేవుండుంటే
ఒకరిని దోచుక ఒకరు సుఖించుట
ఒకనాడేనియు మానడదేలా?
పానము జేసిన నోపక దుష్టుల
బట్టి శిక్షలిడు, దేవుండుంటే

పాపమందే బ్రితికేవారికి
　　ఆపదలైనా కూర్పడదేలా?
అనయము సత్కార్యాచరణాత్ముల
　　పనిగొని బ్రోచే దేవుండుంటే
ఘనులగు సజ్జనులే నిరంతరంబును
　　కష్టనష్టముల పాల్పడుటేలా?
అతని సృష్టిలో సకల ప్రాణులూ
　　ఒకటే యనబడు దేవుండుంటే
మతమని గితనని మాయలుచేసే
　　పతితుల సతగా డేమనడేలా?
జగములంతటా నిండీకృతుడై
　　భగవంతుండగు దేవుండుంటే
జగము పుట్టినది మొదలు యేరికిని
　　సాక్షాత్తుగ కనుపించడదేలా?

## నాలుగో రంగం

(మాలగూడెం. కన్నమదాసు, వెంకటదాసు, సుబ్బదాసు, ఇంకా కొందరూ వుంటారు. రత్తి ఒకప్రక్కన కూర్చుంటుంది. సూరీ, లచ్చి అప్పుడే వస్తారు. లచ్చి నిప్పులు కక్కుతో వుంటుంది.)

కన్నమదాసు: లచ్చీ...

లచ్చి: ఆఁ యిన్నావుగా అన్నయ్యా.

కన్నమదాసు: ఇప్పుడే రత్తి సెపుతుండాది. ఆడు ఆ కోటయ్య మురిక్కూతలు కూశాడంటగా.

లచ్చి: మురిక్కూతలేంటిరా? నన్ను రెక్కట్టుకుని గుంజి మీదచెయ్యేసి... (ఏడుస్తుంది.)

వెంకటదాసు: మీదచెయ్యేసేడంటే.

కన్నమదాసు: ఆ—

రత్తి: ఏం సెపుతుందిరా? దొంగచచ్చినాడు కోటయ్య ను ప్రాణంతో వదుల్తావంట్రా.

లచ్చి: నా కాపరం నాశనం జేసిండు. నా ఓలిసొమ్మెగ్గొట్టాడు. అయ్య బువ్వ ముట్టటంలా.

వెంకటదాసు: మీ యయ్యకు కమతం చేసిందానికి ఇయ్యాల్సిన సొమ్ము ఎగబెట్టాడంటగా.

లచ్చి: అంతా మట్టిఅయింది. నా సొమ్ముపోయింది. నా కాపరం గడ్డలయింది. నా మానం పోయింది. ఇంకా

NATIONAL ARCHIVES OF INDIA

నా బతుకెందుకురా? చచ్చు బతుకు.

రత్తి: పొద్దున మామూలుగా వెంకటేశు పనికెలితే అమ్మనాలుబూతులు తిట్టి కొట్టాడంట్రా.

కన్నమదాసు: ఈళ్ళకు మనలను అమ్మనాలుబూతులు తిట్టడం మామూలైపోయింది.

లచ్చి: నేనీ ఎదవబతుకు బతకలేనురా. అయ్య ఎట్లాగు బతకడు. సత్తె సచ్చానుగాని కోటయ్యను సరికి సత్తా రా? సరకలేకపోతే దెయ్యమై పట్టిఅయినా ఆడ్ని ఏడిపిస్తా.

వెంకటదాసు: అరేకన్నా! నారక్తం వుడికిపోతోందిరా; నేనెళ్ళి ఆ కోటయ్య బుర్రపగలగొడతారా.

కన్నమదాసు: వుండ్రా. తొందరపడగూడదు. సుందరం గారి సలహా అడుగుదాముగా...... ఒరేయ్ అను కున్నంతపనీ చేశాడు. మాతాతలనాటినుంచీ చేస్తున్న ఆ చెరువుపక్క చేను వుంకోడి కిచ్చాడురోయ్.

రత్తి: అయిందీ మనోళ్ళ మన్నుగొట్టాడన్నమాట.

వెంకటదాసు: వుంకోసంగతిరో. సుందరంగారు సెప్పారు పత్రికోసం వెళ్తే. కమ్మసంసార్లు మాలోళ్లను ఇక నుంచీ కమతానికి పెట్టుకోరంట. పొలాలు కౌలు కియ్యరంట.

సుబ్బదాసు: మనమంతా ఆళ్ళ కాళ్ళమీదపడి బాబో మేము మీ బానిసోళ్ళం. తొత్తులం మీ కాలిదూలికి సరిపోలం. మమ్మును రచ్చించాలే. అని ఏడుకొంటే వూళ్ళో వుండనిత్తారంట.

వెంకటదాసు: ఏం కర్మంరా ఆళ్ళకాళ్లు పట్టుకుండాక. తంతుంటే కాలు ముద్దెట్టుకోవాలేం? అమ్మనాలిబూతులు తిడుతుంటే, సిత్తం సిత్తం అనాలె గామోసు.

లచ్చి: ఆళ్ళు మీ పెళ్ళాలను చెరుత్తుంటే, మీ చెల్లెళ్ళ మానం చెడగొట్టి మురికూతలు కూత్తుంటే, బాబో దొరో అని గులాము చేత్తారంట్రా.

రత్తి: సత్తే పోదురా పానం? ఎదవపానం.

కన్నమదాసు. వెంకటేశు కమతంజేసి నాలుగరకలు దున్ని పండించి దాన్యం గాదెల్లోపోసి అడ్డమైన చాకిరీ చేస్తే సుట్టకాలుత్తూ హాయిగాకూకుండి తిట్టతాడూ! బానిస తొత్తులాగ పని చేయించుకుని తినికూర్చుని కొవ్వి మురికిపనులు సేయడం ఏం న్యాయం.

వెంకటదాసు: ఆ మారాజు సుందరంగారు సెప్పలేదంట్రా. పంట పండించడానికి కష్టంమంతా మీదేం. పంటంతా ఆళ్లు దొబ్బటమేం అని.

సుబ్బదాసు: గోసీపెట్టిన కాట్నుంచి పనిచేయించుకుని ఒక్కదమ్మిడీ అన్నా యియ్యకుండా నెట్టేసి కొట్టేడే.

రత్తి: ఆళ్లకేంరా! ఎవళ్ళెట్లాపోయినా ఆళ్ళఅయిదేళ్లు లోపలికిపోతే చాలనురా. సత్తున్నామన్నా ఆళ్ళ బావికాడ నీళ్ళోయరుగందా.

వెంకటదాసు: బావులు ఆళ్ళ సొమ్మా?

సుబ్బదాసు: ఇప్పుడెట్టా మనం బతకటం. నోటికాడి కూడు తీసేసిండ్రు.

సూరి: మన్ని దరిజేరనియ్యకపోతే బతికేదెట్టా? దొరలు దేనికీ రానీయరేమో. మాడి సావాల్సిందే.

లచ్చి: మాలోళ్లు ముట్టుకున్న నీళ్లుతాగడంట. మరి నామీద సెయ్యెట్టేశిండో, వాడిజిమ్మడ. ఎట్లా రక్కిండో చూశావా?

వెంకటదాసు: ఒక్కమాట సెప్పండోయ్. ఆళ్ళ కాళ్ళమీదబడి తన్నులుదిని బూతులుపడి ఆళ్ళ పొలాలు జేసి, ఆళ్ళను బలిపించి మనం తొత్తులమై వుందామా? మన ఆడోళ్ళమీద సెయ్యేసి నోరు మూసుకుని కుక్కల్లాగ కూకుందామా? పందల్లాగ పలక్కుందామా?

సుబ్బదాసు: సత్తేనేంరా. ఒక్కమాటె సత్తామా, రెండుమాట్లు సత్తామా? కొత్తులై పెళ్ళాల్నిబిడ్డల్ని ఆళ్ళకప్పజెప్పి ఆళ్ళనికొల్చి బతికేకంటే సత్తేనేమేలు.

వెంకటదాసు: అశుద్ధం తినే కుక్కలు పందులు కంటే మనల్ని ఈనంగా సూస్తుంటే.

లచ్చి: నా వొంటిమీద సెయ్యేసినోడి రక్తం నాకళ్ళ జూసి మరీనే సత్తారా.

కన్నమదాసు: లచ్చీ! నీ కష్టం చూడలేకుం డుండానే. ఎదవ బతుకయిపోయిందే ఏం చెయ్యడానికీని.

లచ్చి: నీ రక్తంలో ఏడిలేపురా? అన్నా ఏడుత్తావేంరా. నీ ఏడుపూ నాయేడుపూ చూసేవాడెవడు.

సుబ్బదాసు: లాబంలేపురా? ఆళ్ళ మాడు బద్దలుకొట్టుతారా. నా చెల్లి మానంపోయాక నా కెందుకసె ఈ బొందిలో పాణం.

వెంకటదాసు: సూత్తుండా, సూత్తుండా ఎందుకని. ఆ డోళ్ళమీద సెయ్యేసినోళ్ళని గోతిలో పాతిపెట్టక పోతే నా మూతిమీద మీసం ఎందుకురా?

రత్తి: సత్తేనేంరా. సత్తే సత్తాం

కన్నమదాసు: నిజం నిజం. అంతకంటె అయ్యేదేంటి. పొయ్యేదేంటి. ఎంత అన్యాయం ఎంత అన్యాయం.

డబ్బుందని ఇంత పొగరా? వెంకటదాసూ! ఇకలాభం లేదు. ఈళ్ళ పెత్తనం మనకొద్దు! ఇన్నాళ్ళకైనా కళ్ళు తెరిచాము. ఇక మన కాళ్ళమీదే నుంచుందాం రా.

అందరూ:

వద్దురా! మనకొద్దురా!!
యిక
భాగ్యవంతుల పెత్తనంబు,
బాధలెన్నో పెట్టి మనలను
బానిసలుగ జేసికొనియు
తృప్తిజెందక తిరుగుచున్న
తిరుగుబోతుల పెత్తనంబు
వద్దు.........
మోసపుచ్చి మనలో నొకనిని
ముద్దుగా జేరంగదీసియు
మనలో మనకు తగవుపెట్టి
మందలించెడి పెత్తనంబు
వద్దురా......
కష్టపడియు పొట్టనిండక
గణన జేసుక గంజి తాగివ
మదము తలకూ ఎక్కెననియు
మనల తిట్టెడు పెత్తనంబు
వద్దురా......

మనలో మనము తగవులాడఁగ
మధ్యనొచ్చీ కోర్టు కీడ్చియు
శిక్షవేయఁగ దొంగసాక్ష్యము
చెప్పిచుండెడి పెత్తనంబు,
వద్దురా......
మానవులలో జేర్చుకొనక
మనల పారదోలి వారలు
కూలికై వినియోగపరుచుక
కూలద్రోసిన పెత్తనంబు
వద్దురా......
పాప భీతిని యించుకంతయు
పడక వారలు సంతసముతో
కార్మిక బృందంబునంతను
కష్టపెట్టెడి పెత్తనంబు
వద్దురా......
కష్టపడకయె కడుపునిండా
కమ్మని పక్వాలు తినియు
మనలబాధా పెట్టు సోమరి
మందభాగ్యుల పెత్తనంబు
వద్దురా......

# అయిదో రంగం

(కోటయ్యయిల్లు. గదిలో మంచంమీద కోటయ్య కూర్చొనుంటాడు. ఏదో ఆలోచనలో మునిగి వుండును)

వీరయ్య: (ప్రవేశము) ఏం బావా! ఏమిటాలోచిస్తున్నావు.

కోటయ్య: ఇంకా ఏముంది. ఆలోచించేందుకు. ఆ లచ్చి రత్తి ముండలకు పొగరెక్కువయింది. గూడెంలో వాళ్ళందరికీ మనం చేసిన పని చెప్పి అల్లరిచేశారంట. అంతట వాళ్ళందరూ ఎగిరిపడి మనిద్దర్నీ ఏదో చెయ్యాలనుకున్నారంట.

వీరయ్య: ఏడిశారులే. ఏంటి వాళ్ళు చేసేది. పిడకలా?

కోటయ్య: అల్లా అనకు. ఆదమరిచివుంటే ఏదన్నా చేస్తారు. మనం అశ్రద్ధచేసి వూరుకుంటే లాభం లేదు. నీచముండాకొడుకులు. తీరా ఏదిజరిగినా మన కష్టపడితే.

వీరయ్య: అది ఏం చేద్దామని.

కోటయ్య: ఏదిచేసినా మనకు తప్ప రెండో మానవుడికి తెలియకూడదు.

వీరయ్య: నిజమే మీరేదో పచ్చిగావున్నారని అందరికీ అసలే గురగురగావుంది.

కోటయ్య: నేజెప్పేదదేనోయ్.

వీరయ్య: మనం చేసేది మళ్ళా అనుమానంకూడా కలగ కుండా వుండాలి.

కోటయ్య: నేనంతా ఆలోచించాలే. (అటూ ఇటూ చూసి) మనం మళ్ళాను కొట్టినా నరికినా ఎలాగూ బయటపడక మానదు. అర్ధరేత్రికాడ మెల్లగాపోయి ఆ రెండుగుడిసెలకీ నిప్పెట్టి చక్కావచ్చామా, ఇంకె వ్వరికీ తెలియను.

వీరయ్య: నిజమే. రేత్రి ఆ ఏల నెవరుంటారు మేలుకొని.

కోటయ్య: ఈ మాత్రంపనికి మనం ఇద్దరమూ వెళ్ళటం బాగోదు. నడిజాం నీవు పోయి ఆ కాస్తపనీచేసిరా.

వీరయ్య: వెళ్తాగాని ఎవరన్నా చూస్తే.

కోటయ్య: నీకేంభయంలేదు. కోటయ్య నీ పక్కుండగా నీకేంభయమోయ్.

వీరయ్య: సరే. నేపోమొస్తా. నీవు చెప్పిందేది కాదన్నా.

(నిష్క్రమించును)

కోటయ్య: కోటయ్య తలుచుకుంటే ఏదికాదు. వీరయ్య మాదిట్లనైనాడు. చెప్పిందికాదనడు. ఇవ్వాళ ఆ ముండల తిక్కొకుదుల్తుంది. చస్తే చచ్చారు. ఎన్నాళ్ళ నుంచిచూచినా దొంగముండ లచ్చికెంతపొగరు?

ఆరో రంగం

(ఆరోజే అర్ధరాత్రి. గూడెంలో కన్నమదాసిల్లు, వెంకటేశు ఇల్లూ నిప్పంటుకొంటాయి. కన్నమదాసుఇల్లు చూరు ముట్టుతుంది. వెంకటేశు ఇల్లు అంతా కాల్తావుంటుంది. గాలిజోరుగావుంటంచేత చుట్టుపక్కల గుడిసెలన్నీ అంటుకొంటాయి. మంటలు బాగాలేస్తాయి. జనంఅంతా దొరికిన సామానుతోను పిల్లలతోను వీథుల్లో బడతారు. రంగ మంతా మహాభీభత్సంగా వుంటుంది.)

రత్తి: అయిపోయింది. అంతా బూడిద అయిపోతోంది.

వెంకటదాసు: అయ్యయ్యో! గుడిసిలన్నీ తగలడి పోతున్నాయి.

కన్నమదాసు: పాకల్లోగొడ్లు పాకల్లో సత్తున్నాయి. యిప్పియటానికన్నా ఈల్లేదు.

సూరి: అయ్యో! అయ్యో! నేనేంజేసేదిరా పిడకలేసి నోరు కట్టుకొని మూటగట్టిన ముప్పైరూపాయలు బూడిదైపోతుండాయి. నేనిందులోబడి సత్తారోయ్.

మంగి: అయ్యో! నాబిడ్డ.......

లచ్చి: ఏమరో! మాయయ్య కాలిపోతున్నాడ్రో. రండ్రోయ్.

వెంకటదాసు: లాగండి. లాగండి. వెంకటేశును బైటికి లాగండి. (కొందరు పరుగెత్తాలి.)

సుబ్బదాసు: అర్పటాసకి ఒక్క బొట్టయినా నీళ్లు లేవు రా భగవంతుడా.

కన్నమదాసు: ఎట్టాముట్టుకున్నట్టో.

లచ్చి: ఎట్టాముట్టుకుందిరా. ఎవడో పెట్టిండే. అంతకు ముందే ఎవరో పరుగెత్తిన చప్పుడయిందిరా ఏంటోలే అనుకుని అట్టాగే పడుకుంటే పెళాపెళా మోత. లేచి చూస్తే ఇదీ. అయ్యో అయ్యో నోరులేని జీవాలు మాడిపోతుండాయి. ఆ అరుపులు......

కన్నమదాసు: నిప్పెట్టటమే.

సుబ్బదాసు: పెట్టటంగాక? నీకు ముట్టుకుందామని బయట కొచ్చారా ఎవడో సన్నంగా బారుగా వుండాడు. మీాయింటేపుకు పోతుండ్రా. ఎవరామనిసిలని అడిగా అక్కడికి. మాటాడకుండాపోతే ఎవరో అని పోయి పడుకున్నా. కాస్సేపటికి ఈ గోరం.

వెంకటదాసు: ఓరిలంజాకొడుకు. ఎవడైవుంటాడు. దొరికితే కాళ్లుగట్టి మంటలో పడేద్దును.

రత్తి: ఇంకెవడూ? సన్నగా బారుగా ఆడే ఈరిగాడే.

కన్నమదాసు: ఆళ్లు మనందర్నీ చంపాలనేరా? ఇంకెందుకు మనం బతికి. ఇంత గోరంజరుగుతూంటే. చచ్చేం, బతికేం? నేనిందులోపడి సస్తా.

రత్తి: నేనుమట్టుకు ఎందుకు బతికి. నేనూ సస్తా.

లచ్చి: సత్తావంటావ్రి కనకా! సత్తావంటే రత్తీ! మనిళ్ళకి సిచ్చెట్టినోళ్లని సీల్చి సంపకుండా సత్తావంట్రా! నీ రగతం నీళ్ళైందంటావ్రి? నీపౌరుసం బుగ్గయిందంటరా? మూతిమీద మీసాలు లేవ్వూ? సూత్తావేంరా కన్నా, తేలగుడ్డు లేసి. సూత్తావెందుకురా సుబ్బా! మీ సేతులు చచ్చొడ్డాయంట్రా. ఏంరా సూత్తారేంరా.

సుబ్బదాసు: అరేయి. రండావ్రిపోదాము. మన కొంపలు నిప్పెట్టినోళ్ళని నరుకుదాం రండ్రా.

వెంకటదాసు: సూత్తారేం? పోయిన కొంపలకేసి సూచి ఏడిత్తే ఏంలాభంరా. మన్ను అంతామన్నే. గొడ్లూ గోదా ఆస్తీ గిస్తీ అంతామన్నే.

లచ్చి: ఆత్తేంటిరా? మానం పోలేదురా? మీ చెల్లెళ్ల మానం పోతాంటే. మీ తల్లుల్ని చెరుత్తుంటే మీ కొంపలు తగలడతావుంటే సూత్తా కూకుంటారూ? ఎందుకురా మీ బతుకు.

అంతా: ఫూం నడుండి. పోదాము. పదండ్రా.

లచ్చి: అలే అన్నా అమ్మోరి గుళ్ళో కత్తీ, మన గొడ్డళ్లూ, పలుగులూ పట్రిండిరా. నరికేద్దాం కొడవళ్లూ

అయ్యా, ఏయి దొరికితేలయి పట్టుకోండి. చీల్చేసి రక్తం మునగాలిరా.

(చిందులు తొక్కుతూ)

కోటణ్ణి ఈరణ్ణి కోసిపారేస్తాన్
చెయ్యేసినందూకు చెక్కూలూ తీస్తాన్
రక్కినా చేతుల్ని నరికి చూపిస్తాన్
ఓలిసొమ్ముకింద ఓదుస్తు రగతాన్ని
బూతుల్కిమారుగా పోటుపొడుస్తాన్
పేగుల్కి మెడలోను దండల్గవేస్తాన్
కండల్ని కాకుల్కి దండిగావేస్తాన్
కోటణ్ణి ఈరణ్ణి కోసిపారేస్తాన్.

వెంకటదాసు:

మాలలరక్తంలో మరిగుందిరా మగసిరి
తొత్తులరక్తంలో తొంగుందిరా శౌర్యం
కత్తిదెబ్బతో గాని కలగదుర న్యాయం
లేవండి! లేవండి!! లేచి నడువండి!!!

రండి రండ్రా.

కన్నమదాసు:

అంటరానోళ్లాని
అణిచిపెట్టామని
తొత్తుల్ని జేశారు
మత్తులోముంచారు
మత్తొదిలి లేవండి

మనశక్తి చూపండి
కత్తులూ పట్టండి
కండలూ చీల్చండి
పాపిష్టి రక్తాన్ని
బానల్లో పట్టండి.

లేవండిరా. లేవండి.

లచ్చి: (ఒక ఎర్రచీర గుడ్డ జెండావలె వాసానికి కట్టి చేత్తోపుచ్చుకుని) ఒరే! కన్నా! సుబ్బా! రండ్రా నా వెనకాలరండి. అదిగో ఆగుడి కాల్తోంది. ఎల్లి కొరివి తెచ్చుకోండి. రండి నాతోరండి. ఆళ్ళను సంపేద్దాం.

అంతా: పదండి పదండి! (అని పోతారు. మహాకల్లోలంగా వుంటుంది. మధ్యమధ్య నరికేద్దాం సంపేద్దాం అని కేకలు వినిపిస్తాయి.)

అయి పోయింది.

# నవశక్తి

(ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిష్టు పార్టీ పత్రిక)

## బెజవాడ.

కార్మిక-కర్షక సమస్యల్ని శాస్త్రీయంగా-వివరించే ఉత్తమ వ్యాసాలతో—

ప్రపంచపరిస్థితుల్ని భారతీయస్వాతంత్ర్య విప్లవోద్యమ వివరాల్ని వివరించే చక్కని రచనతో—

ఘాటైన సంపాదకీయాలతో—

ఆంధ్రంలో వెలువడే-సోషలిష్టు వారపత్రిక ఇది ఒక్కటే.

చందా ఏడాదికి 3—0—0

విడిప్రతి 0—1—0

---

# The National Front

**65. E. Girgaon Road - - BOMBAY.**

ఆంగ్ల భాషలో వెలువడే మార్క్సిష్టు వారపత్రిక.

చందా ఏడాదికి 4—0—0

6 నెలలకి 2—0—0

---

# The New Age

**277, Triplicane High Road - . MADRAS.**

ఆంగ్లభాషలో — వెలువడే మార్క్సిష్టు మాసపత్రిక.

చందా ఏడాదికి 1—8—

విడిప్రతి 0—2—

# ఆదర్శ గ్రంథ మండలి

ఎలమర్రు, కృష్ణాజిల్లా.

| | | |
|---|---|---|
| 1 | బ్రహ్మచర్యం | 1—0—0 |
| 2 | దేవీజోన్ | 0—8—0 |
| 3 | భారతీయప్రబోధము | 0—1—0 |
| 4 | కర్షకుని కాలగతి | 0—2—0 |
| 5 | డీ వేలరా | 0—8—0 |
| 6 | గాంధీ గారంటే? | 0—0—6 |
| 7 | కమ్యూనిష్టు కరపత్రం (నిషేధము) | 0—4—0 |
| 8 | సామ్యవాద సిద్ధాంతాలు. | 0—2—0 |
| 9 | సామ్రాజ్యవాదము (నిషేధము) | 0—2—0 |
| 10 | మన ధనము (అయిపోయింది) | 0—1—0 |
| 11 | అమ్మ | 1—8—0 |
| 12 | కామ్రేడ్ డిమిట్రాఫ్ | 0—1—0 |
| 13 | వలసదేశాల సమస్య | 0—1—0 |
| 14 | స్టాలిన్-లడ్విగ్గుల సంభాషణ | 0—1—6 |
| 15 | మన సంపద (10 వెం రెండో ముద్రణ) | 0—1—0 |
| 16 | క్రాంతి గీతాలు | 0—4—0 |
| 17 | మాలపిల్ల | 0—4—0 |
| 18 | తిరుగుబాటు | 0—4—0 |
| 19 | కమ్యూనిజానికే జయం | 0—1—0 |
| 20 | సామ్యవాదమంటే? | 0—5—0 |

—(*)—